APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 155 | అక్టోబర్ 23 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌కు రూ. 50వేల జరిమానా!

న్యూఢిల్లీ : పంజాబ్ ముఖ్యమంత్రి, భగవంత్‌మాన్‌కు ఢిల్లీ విమానాశ్రయంలో ఊహించని షాక్ తగిలింది. ఫ్రాన్స్ పర్యటన ముగించుకుని మంగళవారం రాత్రి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనను కస్టమ్స్ అధికారులు దాదాపు మూడు గంటల పాటు నిలిపివేసి, జరిమానా విధించారని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సీఎం భగవంత్ మాన్ తన లగేజీలోని కొన్ని లగ్జరీ వస్తువులను డిక్లేర్ చేయడంలో విఫలమయ్యారన్న కారణంతో అధికారులు కస్టమ్స్ సుంకం విధించినట్లు వెల్లడించాయి. పంజాబ్ వ్యవసాయ, ఆహార శుద్ధి ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లో ప్రమోట్ చేసేందుకు భగవంత్‌మాన్ తన సిబ్బందితో కలిసి ఫ్రాన్స్ వెళ్ళొచ్చారు. అయితే, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో గ్రీన్ ఛానెల్ గుండా బయటకు వస్తున్న సమయంలో భగవంత్‌మాన్‌ను ఆపిన అధికారులు ఆయన సామగ్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిక్లేర్ చేయని కొన్ని లగ్జరీ వస్తువులు కనిపించడంతోనే కస్టమ్స్ డ్యూటీ కింద జరిమానా విధించినట్లు తెలుస్తోంది. మరోవైపు, సీఎంపై కస్టమ్స్ చర్యలను ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండించింది. మాన్ ఫ్రాన్స్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించింది, ఈ నేపథ్యంలోనే పర్యటన జరిగిందని ఆప్ నేత సౌరబ్ భరద్వాజ్ తెలిపారు. కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కేంద్రం ముఖ్యమంత్రి విమానాశ్రయంలో నిర్బంధించింది, ఇది పంజాబీలకు జరిగిన అవమానమని మండిపడ్డారు. కేంద్రం ఒత్తిడి మేరకే అధికారులు ఈ విధంగా ప్రవర్తించారని విమర్శించారు.

## 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలి: వెంకయ్య నాయుడు

హైదరాబాద్ : దేశ ప్రజలందరికీ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలయ్ బలయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమాజాన్ని నిర్మించడంతో పాటు అవినీతి, ఉగ్రవాదాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు. అందువల్ల ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మనుషుల మధ్య ప్రేమను పంచుతూ, ఆత్మీయ అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప వేదిక అలయ్ బలయ్ అని అన్నారు. మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన మధ్య ఉన్న అనుబంధాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. దేశానికి, సమాజానికి అన్నింటికంటే ముఖ్యమైనది ఐక్యత అని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. భారతీయులందరూ భిన్నత్వాన్ని గౌరవిస్తూ సమైక్యంగా ఉండాలని, ప్రకృతితో మమేకమై జీవించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. దేశాభివృద్ధితో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా మాతృభాష తెలుగును పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికలు వాయిదా

## బాబు పవన్ సీరియస్ డిస్కషన్స్!



ఏపీలో తొలి విడతలో జరిగే పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి. వీటి మీద అన్ని వర్గాలు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది. మొత్తం 87 మునిసిపాలిటీలు, 13 కార్పొరేషన్ల ఎన్నికలు వాయిదా పడటంతో ఏపీ రాజకీయం లో కొత్త చర్చ సాగుతోంది. అందరి చూపు ఎస్ఈసీ పైనే ఉంది. ఎన్నికల సంఘం ఏ నిర్ణయం తీసుకుంటుంది అని అంతా ఆలోచిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్ ఈసీ కూడా అన్నీ అధ్యయనం చేసి ఆ మీదట ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించడానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం అవుతోంది అని అంటున్నారు. బాబుతో పవన్ : ఇదిలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలు తొలి విడత వాయిదా నేపథ్యంలో ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నివాసానికి డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ గురువారం వెళ్లారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో వాయిదా పడిన ఎన్నికలు, తదితర పరిణామాల మీద కూటమి మిత్రులు ఇద్దరూ సీరియస్ డిస్కషన్స్ జరిపారు అని అంటున్నారు. తాజా పరిణామాల గురించి కూడా అధినేతలు ఇద్దరి మధ్యలో చర్చ జరిగింది అని అంటున్నారు. ఇక ఏపీలో చూస్తే చాలా చోట్ల టీడీపీ కూటమిలో మూడు పార్టీల నుంచి పెద్ద ఎత్తున నామినేషన్లు పడ్డాయి. దాంతో రెబెల్స్ కూడా అంతే స్థాయిలో నామినేషన్లు వేశారు. తమకు సీటు వస్తుందని ముందే భావించి పోటీకి దిగిన వారు అంతా ఇపుడు రెబెల్స్ గా కొనసాగాలని చూస్తున్నారు. దాంతో వారికి నచ్చ చెప్పి ఎన్నికల బరి నుంచి తప్పించాలని కూటమి పార్టీలు భావిస్తున్నాయి. ఇదే విషయం మీద చంద్రబాబు పవన్ ల మధ్య చర్చ సాగింది అని అంటున్నారు. కూటమి ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని కూడా ఈ ఇద్దరు నేతలు చర్చించారు అని అంటున్నారు. అలాగే రెండవ విడతలో భాగంగా జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపైనా ఈ ఇద్దరు నేతలు డిస్కస్ జరిపారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు నివాసానికి పవన్ కళ్యాణ్ ఎలాంటి సెక్యూరిటీ కాన్వాయ్ లేకుండా ఒంటరిగా రావడం విశేషం. చంద్రబాబుతో చర్చలు జరిపిన అనంతరం పవన్ తిరిగి వెళ్లిపోయారు. ఇక చూస్తే తొలి విడత ఎన్నికల్లో ఎక్కువ మంది రెబెల్స్ నామినేషన్లు వేశారు. సమయాభావం వల్ల వారికి నచ్చ చెప్పడం అన్నది పార్టీలకు కుదరదని అంతా అనుకున్నారు. ఇపుడు అనుకోకుండా ఎస్ ఈసీ తొలి విడత ఎన్నికల ప్రక్రియను వాయిదా వేయడంతో కూటమి పార్టీలకు ఈ విధంగా వెసులుబాటు లభించింది అని అంటున్నారు. దాంతో టీడీపీ జనసేన అధినాయకత్వాలు వందల సీట్లలో పరిస్థితులను పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టి రెబెల్స్ ని దారికి తెచ్చేందుకు చూస్తున్నారు అంటున్నారు. అలాగే కూటమి ఐక్యతను మరింతగా ముందుకు తీసుకుని పోవడానికి ఒక విధంగా ఈ గ్యాప్ అన్నది కలసి వచ్చింది అని అంటున్నారు.

# సర్ పై నిరసనలు... నిర్మలమ్మ భర్త సైతం!



ఆమె దేశానికే ఆర్థిక మంత్రి. అధికార ఎన్డీయేలో అత్యంత కీలకమైన పోర్ట్ ఫోలియోను చూస్తున్నారు. అంతకు ముందు తొలి మహిళా రక్షణ మంత్రిగా కూడా పనిచేశారు. దేశంలో ఎక్కువ బడ్జెట్లు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా కూడా ఉన్నారు. బీజేపీలో ఆమె కీలక నాయకురాలిగా ఉన్నారు. ఇక ఆమె భర్త పరకాల ప్రభాకర్ ఏపీ రాజకీయాల్లో తెలిసిన పేరు. లెఫ్ట్ భావజాలం ఉన్న ఆయన గతంలో ప్రజారాజ్యం పార్టీలో పనిచేశారు. 2014లో ఏపీలో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వంలో సలహాదారునిగా పనిచేశారు. ఘాశ్రీంశీ =ముఃన – హనీట్రాప్ లో ఏసీపీ.. ఇన్ స్పెక్టర్ ఎలా పడ్డారబ్బా? బీజేపీ విధానాలకు యాంటీగా : ఇక ఎకనామిస్ట్ అయిన పరకాల ప్రభాకర్ బీజేపీ రైటిస్ట్ భావజాలానికి పూర్తి వ్యతిరేకం. ఆయన బహిరంగంగానే బీజేపీ ఆర్థిక విధానాలను విమర్శిస్తూ ఉంటారు. ఇక దేశంలో యాంటీ బీజేపీ ఉద్యమాలలో ఆయన చురుకుగా పాల్గొంటారు. ఓటు చోరీ మీద కానీ ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణల విషయంలో కానీ పరకాల ప్రభాకర్ ఎపుడూ గట్టిగానే మాట్లాడుతూ ఉంటారు. డిబేట్లలో పాల్గొని ప్రభుత్వం తీరుని తప్పుపడుతూంటారు. సర్ కి వ్యతిరేకంగా ఈ నేపథ్యంలో సర్ కి వ్యతిరేకంగా ఈ నెల 23న జరిగే దేశవ్యాప్త నిరసనలలో పరకాల ప్రభాకర్ పాల్గొంటున్నారు. ఆ రోజున ఢిల్లీలో జరిగే నిరసనలలో ఆయన హాజరు కావడం ఇపుడు చర్చగా సాగుతోంది. పీపుల్ అగైనెస్ట్ సర్ అలియెన్స్ పేరుతో సీజేపీ తో పాటు సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తున్న ఉద్యమకారులు, ఇతర ప్రముఖులు అంతా కలసి ఈ కార్యక్రమాలలో పాల్గొంటారని అంటున్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు ప్రకాష్ రాజ్, రైతు నేత రాకేష్ టికాయత్, మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ సహా అనేక మంది పాల్గొంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోనే పరకాల ప్రభాకర్ పాల్గొనే ఈ కార్యక్రమం ప్రభుత్వానికి యాంటీగానే అన్నది తెలిసిందే. మరి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నారు. దాంతో బీజేపీ మీద పరకాల విమర్శలు మరింత ఆసక్తిని పెంచనున్నాయి. రాజకీయాల్లో కానీ సిద్ధాంతాలలో కానీ ఎవరైనా భిన్నమైన ఆలోచనలు చేయవచ్చు. అందులో అన్న దమ్ములు భార్యభర్తలు అని కాదు కుటుంబ సభ్యులలో భిన్నాభిప్రాయాలు అన్నవి సహజం. అయితే నిర్మల బీజేపీ ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న క్రమంలో కూడా ఏ మాత్రం తగ్గకుండా తన భావజాలాన్ని కానీ తన ఆలోచనలను కానీ పరకాల ముందుకు తీసుకుని వెళ్ళడమే ఇంట్రెస్టింగ్ పాయింట్ గా అంతా చూస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ రాజీనామా చేస్తారా?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజకీయ భవిష్యత్తుపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆయన డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేసి, త్వరలో టీవీ ఛానల్ ప్రారంభించబోతున్నారంటూ గత 24 గంటలుగా కొన్ని పోస్టులు వైరల్ అవుతున్నాయి. దీనిపై జనసేన పార్టీ స్పందిస్తూ ఆ ప్రచారాన్ని తీవ్రంగా ఖండించింది. పవన్ కళ్యాణ్ రాజీనామా చేయబోతున్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో ఈ సందేశాలను ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు, పవన్ కళ్యాణ్ కార్యాలయం కూడా ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. Deputy CMO, Andhra Pradesh పేరుతో వాట్సాప్‌లో నిర్వహిస్తున్న ఛానల్‌కు అధికారిక డిప్యూటీ సీఎం కార్యాలయంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ప్రభుత్వ కార్యాలయం పేరును ఉపయోగించి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ప్రభుత్వ కార్యాలయాల పేరుతో నకిలీ ఛానళ్లు నిర్వహించడం తీవ్రమైన విషయమని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కార్యాలయం హెచ్చరించింది. ప్రజలు ఇలాంటి ఛానళ్లలో వచ్చే సందేశాలను నమ్మవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయడానికి ముందు సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ రాజీనామా చేస్తారనే ప్రచారాన్ని జనసేన ఖండించింది. అధికారిక ప్రకటనలు, విశ్వసనీయ సమాచారాన్ని మాత్రమే నమ్మాలని పార్టీ ప్రజలకు సూచిస్తోంది.

# గుండ కుటుంబంతో ధర్మాన సేఫ్ గేమ్ ?



ఉమ్మడి శ్రీకాకుళం జిల్లలో ధర్మాన ప్రసాదరావు సీనియర్ మోస్ట్ లీడర్. చిన్న వయసులోనే మంత్రి పదవిని చేపట్టిన ఆయన ఇప్పటికి అయిదు సార్లు ఎమ్మెల్యేగా పలు మార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఉత్తరాంధ్రా స్థాయి నేతగా ఉన్నారు. ప్రముఖ బీసీ నేతగా అందరి మన్ననలు అందుకున్నారు. మంచి వాగ్దాటి ఆయన సొంతం. ఇక వ్యూహాల విషయంలో ఆయనను అంతా కూడా దిట్ట అంటారు. అలాంటి ధర్మాన దశాబ్దాల రాజకీయ జీవితంలో తన వారసుడిని ముందుకు తేలేకపోతున్నారు అని అంటున్నారు. ఇపుడు చాన్స్ వచ్చినా పక్క పార్టీ నుంచి నాయకులను తెచ్చి సేఫ్ గేమ్ ఆడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే 2021లో వైసీపీ అధికారంలో ఉన్నపుడు శ్రీకాకుళం కార్పోరేషన్ కి ఎన్నికలు పెట్టించాలని ధర్మాన సోదరులు ప్రయత్నించారు అని గుర్తు చేస్తున్నారు. ఆనాడు తన కుమారుడు రామ్ మనోహర్ నాయుడుని తొలి మేయర్ గా చేయాలని కూడా ఆరాటపడిన విషయాన్ని కూడా చెబుతున్నారు. అయితే కోర్టు వివాదాల వల్ల శ్రీకాకుళానికి అప్పట్లో ఎన్నికలు జరగలేదు, మరి ఇపుడు చూస్తే కచ్చితంగా తమ ఇంటి వారికే పదవులు ఇవ్వవచ్చు కదా అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే శ్రీకాకుళం మేయర్ మహిళకు రిజర్వ్ అయింది. దాంతో తమ వారినే ముందు పెట్టి గెలిచి చూపించవచ్చు కదా అన్నది ప్రత్యర్థుల మాటగా ఉంది. గుండా కుటుంబంతో కలసి : ఇక చూస్తే శ్రీకాకుళం జిల్లాలో గుండా అప్పల సూర్యనారాయణ కుటుంబానికి ఎంతో మంచి పేరు ఉంది. కాబట్టే ఆయన నాలుగు సార్లు శ్రీకాకుళం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి కూడా అయ్యారు. ఆయన సతీమణిగా లక్ష్మీదేవి కూడా 2014లో గెలిచారు. ఇపుడు ఆ కుటుంబాన్ని వైసీపీలోకి ధర్మాన సోదరులు తీసుకుని వచ్చారు. పైగా ఖర్చులన్నీ పెట్టుకుంటామని హామీ ఇచ్చి మరీ టీడీపీ నేత గుండా లక్ష్మీదేవిని వైసీపీలోకి తీసుకు వస్తున్నారని ప్రచారం సాగుతోంది. మరి టీడీపీలో ఉన్న లక్ష్మీదేవిని తెచ్చి వైసీపీ టికెట్ ఇచ్చే బదులు తన కుటుంబీకులకో లేదా వైసీపీలో మాజీ మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన పద్మావతి లాంటి వారికో టికెట్ ఇచ్చి గెలిపించవచ్చు కదా అని ప్రశ్నిస్తున్నారు. ఇక చూస్తే గుండా కుటుంబానికి శ్రీకాకుళం జిల్లాలో మంచి పేరు ఉంది. బలం కూడా ఉంది. అయితే ఆమె వైసీపీలోకి చేరడం వల్ల ఆ బలం అంతా ఈ వైపు షిఫ్ట్ అవుతుందా అంటే ఆలోచించాల్సిందే. ఎందుకంటే నాయకులు వెళ్ళినంత మాత్రాన పార్టీ క్యాడర్ వెంట వెళ్లే సందర్భాలు బహు తక్కువ. పైగా నాడు కాంగ్రెస్ తో తరువాత వైసీపీతో నేరుగా నిలిచి పోరాడిన చరిత్ర శ్రీకాకుళం టీడీపీ క్యాడర్ కి ఉంది. అందుకే వారు వెంట వచ్చేది ఉండదని అంటున్నారు. ఇక చూస్తే శ్రీకాకుళం ఎమ్మెల్యేగా గోండు శంకర్ ఉన్నారు. ఆయన బాగానే పాతుకుని పోయారు. దాంతో క్యాడర్ ని ఆపుతారు అని అంటున్నారు. మరి గుండా లక్ష్మీదేవిని వైసీపీలోకి తెచ్చి ధర్మాన సోదరులు గెలిపించగలరా అన్నది మరో ప్రశ్న. అధికార కూటమితో : ఇక అధికార కూటమితో ఢీ కొట్టాల్సిన పరిస్థితి ఉందిపుడు. శ్రీకాకుళం మేయర్ టికెట్ ని జనసేనకు కేటాయించారు. దాంతో పాటు కింజరాపు కుటుంబీకులు బాబాయి అబ్బాయి ఇద్దరూ ప్రతిష్టగా తీసుకుంటారు. శ్రీకాకుళం అంటేనే టీడీపీకి కంచుకోట. అత్యధిక సార్లు ఆ పార్టీనే అక్కడ గెలిచింది. అలాంటి చోట వైసీపీ నుంచి లక్ష్మీదేవి పోటీ పడితే గెలుపు అవకాశాలు ఏ మేరకు అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి అయితే ధర్మాన సోదరులు గుండ లక్ష్మీదేవిని పార్టీలోకి తెచ్చి సేఫ్ గేమ్ ఆడుతున్నారన్నదే చర్చగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఫేస్ బుక్ కు రూ.2.3లక్షల కోట్ల జరిమానా? అసలీ కేసేంటి?




అమెరికా దేశ చరిత్రలోనే ఒక కంపెనీకి రూ. 2.3లక్షల కోట్ల ఫైన్ విధించిన సంచలనం చోటు చేసుకుంది. సోషల్ మీడియా దిగ్గజం మెటా (ఫేస్ బుక్) కు న్యూమెక్సికో కోర్టు 25 బిలియన్ డాలర్లు (మన రూపాయిల్లో సుమారు రూ. 2.1 లక్షల కోట్ల నుంచి రూ. 2.3 లక్షల కోట్లు) జరిమానా విధిస్తూ సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. అక్టోబరు 21న వెలువడిన ఈ తీర్పు సిలికాన్ వ్యాలీలో హాట్ టాపిక్ గా మారింది. డేటా గోప్యత విషయంలో యూజర్లను తప్పుదారి పట్టించినందుకు ఈ భారీ ఫైన్ పడింది. ఇంతకూ ఈ కేసేంటి? ఇంత భారీ జరిమానా ఎందుకు విధించారు? ఈ కేసు వేసిన వారు ఎవరు? తాజా తీర్పు నేపథ్యంలో ఏం జరగనుంది? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే.. అమెరికా అధ్యక్ష ఎన్నిక వేళ (2016) ఇప్పటి మెటా అప్పటి ఫేస్ బుక్ వినియోగదారుల డేటాను కేంబ్రిడ్జ్ అనలిటిగా సంస్థ సేకరించి.. పొలిటికల్ ప్రచారానికి దుర్వినియోగం చేసిందన్నది కీలక ఆరోపణ. కేంబ్రిడ్జ్ అనలిటిగా ఒక బ్రిటిష్ కన్సల్టింగ్ సంస్థ. లండన్ కేంద్రంగా సాగే ఈ బ్రిటిష్ పొలిటికల్ డేటా కన్సల్టింగ్ సంస్థ 2013లో ప్రారంభమైంది. వివిధ దేశాల ఎన్నికల్లో ఓటర్ల నాడిని పట్టుకోవటానికి ఈ సంస్థ పని చేస్తుంది. సోషల్ మీడియా నుంచి ప్రజల వ్యక్తిగత ఇష్టాయిష్టాలు.. వారి ప్రవర్తన వివరాల్ని సేకరించి.. అందుకు తగ్గట్లు రాజకీయ ప్రకటనల్ని రూపొందించటం.. ఓటర్లను ప్రభావితం చేయటం దీని ప్రధాన వ్యాపారం. ఈ సంస్థ ఎత్తుగడల కారణంగా 2016లో ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు.. బ్రిటన్ యూరోపియన్ యూనియన్ నుంచి విడిపోవటానికి కారణమైన బ్రెక్సిట్ ప్రచారంలోనూ కీలక భూమిక పోషించింది. అంతేకాదు ఫేస్ బుక్ లో ఒక చిన్న క్విజ్ యాప్ ద్వారా కోట్లాది మంది డేటాను దొంగలించిన వైనాన్ని 2018లో గుర్తించారు. రోజులో రూ. 303 కోట్ల లిక్కర్ సేల్ డేటా ఎలా బయటకు వచ్చింది? ఫేస్ బుక్ డేటాను కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థ అక్రమంగా పొంచింది. అయితే.. ఈ డేటా లీక్ ను అడ్డుకోవటంలోనూ.. యూర్ల విలువైన వివరాలు బయటకు వెళ్లేందుకు కారణమైన ఫేస్ బుక్ నిర్లక్ష్యానికి ప్రతిగా భారీగా ఫైన్లు చెల్లించాల్సి వచ్చింది. ఇప్పటివరకు ఈ సంస్థ కారణంగా రూ. 2.63 లక్షల కోట్ల ఫైన్లు పడగా.. ఇప్పటివరకు సెటిల్ మెంట్లలో భాగంగా ఫేస్ బుక్ రూ. 9950 కోట్ల చెల్లింపులు జరిపింది. మిగిలిన కేసులు అప్పీలు.. పెండింగ్ లో ఉన్నాయి. ప్రస్తుతం ఈ సంస్థ సంగతేంటి? ఫేస్ బుక్ కు ఇంత భారీ ఆర్థిక నష్టానికి గురి చేసిన కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థ విషయానికి వస్తే.. వీరి స్కాం ప్రపంచ వ్యాప్తంగా సంచలనంగా మారటం.. చట్టపరమైన ఇబ్బందులు ఎక్కువ కావటంతో ఈ ఒత్తిళ్లను తట్టుకోలేక 2018లోనే ఈ సంస్థ తన వ్యాపారాలను పూర్తిగా మూసేసి.. దివాలా ప్రకటించింది. ప్రస్తుతం ఈ సంస్థ ఉనికిలో లేదు. కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థ అధినేత ఎవరు? వారిప్పుడు ఎక్కడ? ఇక్కడో ఆసక్తికర అంశాల్ని చెప్పాల్సి వస్తుంది. కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థ అధినేతలుగా అమెరికాలో అత్యంత సంపన్నులైన రాబర్ట్ మర్సర్ ఫ్యామిలీ. వీరు ఈ సంస్థలో పెట్టిన పెట్టుబడి రూ. 42 కోట్లు మాత్రమే. సంచలన వివాదాల నేపథ్యంలో సంస్థను మూసేయటంతో ఆర్థిక నష్టంగా రూ. 42 కోట్లుగా కనిపిస్తుంది. కానీ.. వారి తాజా ఆస్తుల విలువ రూ. 12వేల కోట్లకు పైనే. కాకుంటే కంపెనీ మీద ఉండే కేసులు.. వ్యక్తిగతంగా వెంటాడవు. దీంతో వారికి ఎలాంటి ఇబ్బంది లేదు. కాకుంటే.. రాబర్ట్ మర్సర్ కుటుంబానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ కు భారీ నష్టం వాటిల్లింది. ప్రస్తుతం వారేం చేస్తున్నారు? డిజిటల్ డేటా వ్యాపారాన్ని తగ్గించేసిన రాబర్ట్ మర్సర్ ఫ్యామిలీ ప్రస్తుతం అమెరికాలోని రిపబ్లికన్లకు.. పబ్లికేషన్లకు.. వివిధ స్వచ్ఛంద సంస్థలకు బ్యాక్ ఎండ్ ఫండింగ్ భారీగా ఇస్తున్నారు. అమెరికాలో ఈ వ్యాపారం చట్టబద్ధమైనది. వీరి వ్యాపారం ఎక్కువగా హెడ్జ్ ఫండ్స్.. ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు.. ఫౌండేషన్లుగా చెబుతారు. న్యూమెక్సికో వేసిన కేసేంటి? ఈ స్కాం వెలుగు చూసిన తర్వాత డేటా దుర్వినియోగం కావటానికి కారణమైన ఫేస్ బుక్ మీద కేసు వేసింది. ఈ కుంభకోణం వెలుగు చేసిన తర్వాత ఫేస్ బుక్ స్పందిస్తూ.. తమ అంతర్గత భద్రతా లోపాలపై సమగ్ర విచారణ జరుపుతామని పేర్కొంది. అయితే.. ఫేస్ బుక్ ఆ మాటను నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ 2021లో న్యూమెక్సికో అటార్నీ జనరల్ హెక్టార్ బెల్డెరాస్ (ఇప్పుడు ఆయన ఈ పదవిలో లేరు) కోర్టులో కేసు వేశారు. ఎవరీ హెక్టార్ బాల్డెరాస్? ఇప్పుడు ఎక్కడ? అమెరికాకు చెందిన ప్రముఖ న్యాయవాది.. రాజకీయ నాయకుడు. న్యూమెక్సికోలోని ఒక వెనుకబడిన ప్రాంతంలో సింగిల్ మదర్ సంరక్షణలో పెరిగిన వ్యక్తి. ప్రభుత్వ సాయంతో పెరిగి.. పట్టుదలతో లా పట్టా సాధించారు. 2015–22 వరకు వరుసగా రెండుసార్లు న్యూమెక్సికో అటార్నీ జనరల్ గా సేవలు అందించారు. అంతకు ముందు న్యూమెక్సికో స్టేట్ ఆడిటర్ గా పని చేశారు. 2022 చివర్లో అటార్నీ జనరల్ గా పదవీకాలం ముగిసిన తర్వాత క్రియాశీల రాజకీయాల నుంచి బయటకు వచ్చి కార్పొరేట్ రంగంలోకి షిఫ్ట్ అయ్యారు. ప్రస్తుతం నార్తర్న్ న్యూమెక్సికో కాలేజ్ కు సీఈవోగా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'టీఏసీ ఇన్ఫోసెక్ లిమిటెడ్' ఇండిపెండెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాజా తీర్పు ఎలా? మెటాపై ఈ కేసును మాజీ అటార్నీ జనరల్ హెక్టార్ బాల్డెరాస్ ప్రారంభించినా.. దాన్ని తర్వాతి కాలంలో ముందుకు తీసుకెళ్లి.. తాజాగా సంచలన తీర్పునకు కారణం మాత్రం అటార్నీ జనరల్ రౌల్ తోరెజ్. ఇక్కడ ఈ పెద్ద మనిషి గురించి కాస్త చెప్పాలి. ఈ స్కాం వెలుగు చూసినప్పుడు అమెరికాలోని ఇతర రాష్ట్రాలన్నీ కూడా ఒక గ్రూప్ గా మెటాపై పోరాడాలని భావించాయి.అయితే.. ఆ గ్రూప్ నుంచి హెక్టార్ బాల్డెరాస్ మాత్రం విడిపోయి.. ఒంటరిగా స్వతంత్ర న్యాయపోరాటం చేయాలని నిర్ణయించారు. దీంతో.. ఈ రోజు న్యూమెక్సికోకు యాభై రెట్లు ఎక్కువ ఫైన్ దక్కింది. ఈ కారణంగానే ఇప్పుడు అత్యంత భారీ ఫైన్ కోర్టు విధించేందుకు కారణం కావటమే కాదు.. ఆ భారీ మొత్తం న్యూమెక్సికో కు దక్కనుంది. తాజా తీర్పుపై ఆయన స్పందనేంటి? తాజా జరిమానా సిలికాన్ వ్యాలీలోని టెక్ దిగ్గజాలకు స్పష్టమైన హెచ్చరికగా పేర్కొన్నారు. ఎంతటి అగ్రశ్రేణి కంపెనీ అయినా వినియోగదారులుమోసం చేస్తే చట్టం ముందుకు వారు మోకరిల్లాల్సిందేనని స్పష్టం చేశారు. న్యూమెక్సికో పౌరుల హక్కులను కాలరాస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. అమెరికా న్యాయ చరిత్రలోనే ఒక రాష్ట్రం ఒంటరిగా పోరాడి.. ఒక కార్పొరేట్ సంస్థపై సాధించిన అతి భారీ విజయంగా పలువురు అభివర్ణిస్తున్నారు. మెటా ఇప్పుడేం చేయనుంది? ప్రస్తుతం ఈ కేసులో ప్రతికూలమైన తీర్పును ఎదుర్కొన్న మోటా.. అప్పీల్ కు వెళ్లనున్నట్లుగా వెల్లడించింది. తీర్పు వెలువడిన వెంటనే మెటా చీఫ్ లీగల్ అధికారి సీజే మహోనీ స్పందిస్తూ.. తాము ఈ కేసుపై అప్పీల్ కు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. దీంతో.. ఈ కేసు తదుపరి తీర్పు రావటానికి కనీసం 2–5 ఏళ్లు పట్టే అవకాశం ఉంది. రెండు పక్షాల లాయర్లు ఉన్నత కోర్టులో మళ్లీ సుదీర్ఘమైన వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతుంది? అప్పీల్ ఓడితే ఏమవుతుంది? ఒకవేళ అప్పీల్ కోర్టులో మెటా ఓడిపోతే.. ఫైన్ తో పాటు భారీ వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో మెటా బలమైన వాదనకు ఉన్నత న్యాయస్థానం సానుకూలంగా స్పందిస్తే కేసును పూర్తిగా కొట్టివేసే వీలుంది. లేదంటే.. ఫైన్ మొత్తాన్ని తగ్గించే అవకాశం ఉంది. తాజా పరిణామాల్ని చూస్తే.. మెటా లాయర్లు జరిమానా మొత్తాన్ని తగ్గించుకోవటమే ప్రధాన లక్ష్యంగా అప్పీల్ ఉందంటున్నారు. మరోవైపు న్యూమెక్సికో ప్రభుత్వం మాత్రం మెటాను పక్కా ఆధారాలతో ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని.. ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని స్పష్టం చేసింది.




# అమెరికా నుంచి భారత్‌కు ఐటీ ఉద్యోగుల రివర్స్ జర్నీ..

ఒకప్పుడు అమెరికాలో ఐటీ ఉద్యోగం సంపాదించడం భారతీయ యువతకు ఒక డ్రీమ్ గోల్. భారీ వేతనాలు.. మెరుగైన జీవన ప్రమాణాలు.. అంతర్జాతీయ స్థాయి కెరీర్ అవకాశాల కోసం వేలాది మంది టెక్ నిపుణులు అమెరికా బాట పట్టేవారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. వీసా అనిశ్చితులు, ప్రధాన టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు.. కఠినతరం అవుతున్న ఇమ్మిగ్రేషన్ విధానాల నేపథ్యంలో గడిచిన కొన్ని నెలలుగా అనేకమంది భారతీయ ఐటీ నిపుణులు స్వదేశానికి తిరిగి వస్తున్నారు. గణాంకాలు ఏం చెబుతున్నాయి? స్టాఫింగ్ దిగ్గజం ఎక్స్‌–ఫీనో వెల్లడించిన నివేదిక ప్రకారం.. **2026** జనవరి నుంచి సెప్టెంబర్ వరకు కేవలం తొమ్మిది నెలల్లోనే సుమారు **12,700** మంది టెక్నాలజీ నిపుణులు అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వచ్చారు. గత నాలుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఈ సంఖ్య ప్రతిఏటా పెరుగుతూ వస్తోంది.. **2023**లో **7,200** మంది, **2024**లో **9,800** మంది, **2025**లో **15,100** మంది, **2026** తొలి **9** నెలల్లో **12,700** మంది వెనక్కి తిరిగి వచ్చారు. అయితే ఈ తిరోగమనం మధ్య కూడా భారత్ నుంచి అమెరికాకు వెళ్లే నిపుణుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంది. ఈ ఏడాదే సెప్టెంబర్ నాటికి సుమారు **14,500** మంది భారత్ నుంచి అమెరికాకు వెళ్లడం విశేషం. అతిపెద్ద సవాలు స్వదేశానికి తిరిగి వస్తున్న ఐటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వేతన వ్యత్యాసం. అమెరికాలో హెచ్1బీ వీసాపై పనిచేసే ఒక ఫుల్‌స్టాక్ ఇంజినీర్ సగటున ఏడాదికి **105,000** డాలర్లు (సుమారు **70,000 – 150,000**) డాలర్ల వరకు వేతనం పొందుతారు. కానీ భారత్‌లో అదే నైపుణ్యం, అనుభవం ఉన్న నిపుణులకు ఏడాదికి **20,000** డాలర్ల నుంచి **32,000** డాలర్ల మధ్య మాత్రమే లభిస్తోంది. అయితే రెండు దేశాల్లో ఉన్న పన్నులు, జీవన వ్యయం, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ ఆర్థిక పరిస్థితుల్లో కొంత వ్యత్యాసం తగ్గినప్పటికీ ఆదాయంలో కోత మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. అనుభవం కంటే నైపుణ్యాలకే పీఠం గతంలో విదేశీ అనుభవం ఉంటే భారత్‌లో ఉద్యోగం సులువుగా లభించేది. కానీ మారుతున్న టెక్నాలజీ యుగంలో పరిస్థితులు మారాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతికతల్లో ప్రతిభ ఉన్నవారికే కంపెనీలు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాయి. "అమెరికాలో పదేళ్ల అనుభవం ఉన్నప్పటికీ ప్రస్తుత మార్కెట్ అవసరాలకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఆశించిన ఉద్యోగం దక్కడం కష్టమే." అని టీమ్ లీజ్ డిజిటల్ సీఈవో నీతి శర్మ కుండబద్దలు కొట్టారు. వీసా గ్రేస్ పీరియడ్ ఒత్తిళ్లు హెచ్1బీ వీసాపై అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్యోగం కోల్పోతే గరిష్ఠంగా 60 రోజుల గ్రేస్ పీరియడ్ మాత్రమే లభిస్తుంది. ఈ సమయంలోగా కొత్త ఉద్యోగం వెతుక్కోవడం లేదా వీసా బదిలీ చేసుకోవడం కుదరకపోతే కుటుంబ సభ్యుల భవిష్యత్తు , పిల్లల చదువులు, ఆర్థిక రుణాల దృష్ట్యా స్వదేశానికి రాక తప్పనిసరి అవుతోంది. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు భారత్‌లో కొత్త అవకాశాలను సృష్టిస్తున్నప్పటికీ ఇక్కడి స్థానిక అనుభవజ్ఞుల పోటీని తట్టుకోవడం సవాలుగా మారింది. అమెరికా ఉద్యోగాల క్రేజ్ పూర్తిగా తగ్గకపోయినా..మారిన పరిస్థితుల వల్ల ఉద్యోగులకు "స్కిల్ అప్‌గ్రేడేషన్" తప్పనిసరిగా మారింది. ఏ దేశంలో పనిచేస్తున్నా.. ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతను పుణికిపుచ్చుకోవడమే నిలకడైన కెరీర్‌కు ఏకైక మార్గం.

APBIL/26/A4072.
గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక


# డిసెంబర్ 3వ తారీకు వరకు పీజీ ఆర్ ఎస్ రద్దు




గోకవరం అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : ఏపీ లో అక్టోబర్ 14 న విడుదల అయిన స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ స్థానిక సంస్థల ఎన్నికలలో చివరిగా డిసెంబర్ 3వరకు గ్రామ పంచాయతీ ఎన్నికల 3వ ఫేజ్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి ఆఖరి దశ ఎన్నికల వరకు కొనసాగనున్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎలక్షన్ కోడ్) (MCC) అక్టోబర్ 14 నుండి డిసెంబర్ 3 వరకు అమలులో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) – వీజజ కారణంగా ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) గ్రీవెన్స్ డిసెంబర్ 3వరకు రద్దు చేస్తున్నట్లుఎంపీడీఓ గోవింద్ తెలిపారు

# స్థానిక ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు

## అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిఘా
## నిబంధనలు పాటించాలి తూర్పుగోదావరి జిల్లా నార్త్ జోన్ పోలీసులు




గోకవరం అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. నార్త్ జోన్ పరిధిలోని రాజానగరం కోరుకొండ, సీతానగరం గోకవరం మండలాల్లో ఎన్నికల భద్రతను డీఎస్పీ జీవన ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. కోరుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణమూర్తి పర్యవేక్షణలో గోకవరం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో గోకవరంలో భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులతో పాటు మరో ఇద్దరికి మాత్రమే అనుమతి కల్పిస్తూ ఇతరుల రాకపోకలను నియంత్రిస్తున్నారు. కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకురాజకీయ నాయకులు ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పవన్ చేసిన అభివృద్దే గెలిపిస్తుంది

## .. 21వ వార్డు జనసేన అభ్యర్థి బాలిపల్లి



పిఠాపురం, (జి ఎస్ బి వార్త ) : పిఠాపురం జగ్గయ్య చెరువు కాలనీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తనను గెలిపిస్తాయని 21వ వార్డు జనసేన అభ్యర్థి బాలిపల్లి రాంబాబు అన్నారు. గురువారం కాలనీలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. రెండెళ్ల కాలంలో కాలనీలో నిర్మించిన రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి పనులను గుర్తు చేశారు. పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేగా గతంలో ఎన్నడూ లేనంతటి అభివృద్ధిని జగ్గయ్యచెరువులో చేశారని చెప్పారు. మరింత అభివృద్ధి, రోడ్లు, డ్రెయిన్లు వీధి దీపాలుతో పాటూ స్వచ్ఛకాలనీగా వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి చెందాలీ అంటే ప్రభుత్వం మద్దతు అవసరమన్నారు. జనసేనను గెలిపించడం ద్వారా ఇది సాధ్యం అవుతుందని చెప్పారు. గ్లాసు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ‘రింగ్’ తిప్పుతారా..!

## .. మున్సిపల్ బ్యాలెట్ లో ఉంగరం ..2014 శాసన సభ ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన ఉంగరం
## .. పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో 20 మంది స్వతంత్రుల గుర్తు ఉంగరం




పిఠాపురం, (జి ఎస్ బి వార్త ) : పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో ఉంగరం బ్యాలెట్ పైకి వచ్చింది. 2014 శాసన సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ గుర్తు ఉంగరమే. ఆ ఎన్నికల్లో వర్మ 47వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. తర్వాత ఎప్పుడూ ఉంగరం గుర్తు బ్యాలెట్ పేపర్లో కనిపించలేదు. తాజా మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే గుర్తుల్లో ఉంగరం వుండటంతో ఆసక్తి కరంగా దాదాపు స్వతంత్రులు అందరూ ఉంగరం గుర్తును ఎంచుకున్నారు. 36 వార్డులు వున్న మున్సిపాల్టీలో సుమారు 20 మంది స్వతంత్రులు ఉంగరం గుర్తుతో ప్రధాన పార్టీలకు షాక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. పోటీలో వున్న స్వతంత్రులు ఇటు జనసేన, అటు తెలుగుదేశం పార్టీలకు రెబల్స్ కావడం గమనార్హం. ఆయా పార్టీలు సీట్లు ఇవ్వడానికి నిరాకరించడంతో స్వతంత్రులుగా బరిలో నిలిచారు. వీరిలో సగానికి పైగా తెలుగుదేశం పార్టీ రెబల్స్ కాగా జనసేన నుంచి తక్కువ మంది రెబల్స్ బరిలో వున్నారు. కూటమి సీట్లు సర్థుబాట్లులో తెలుగుదేశం పార్టీకి కేవలం 9 సీట్లు మాత్రమే కేటాయించడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఎప్పుడూ ఇంత పెద్ద సంఖ్యలో స్వతంత్రులు పోటీలో లేరు. ఈ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో స్వతంత్రులు గెలిచి ప్రధాన పార్టీలకు షాక్ ఇస్తారని చెబుతున్నారు. 2014 లో వర్మకు విజయాన్ని కట్టబెట్టి రికార్డు సృష్టించిన ఉంగరం తమకూ ఆ అదృష్టాన్ని ఇస్తుందని అభ్యర్థులు భావిస్తున్నారు.

# పిఠాపురంలో జనసేన బోణీ..!

## .. మూడు కౌన్సిల్ స్థానాలు ఏకగ్రీవం
## .. చైర్మన్ స్థానానికి ఐదుగురు పోటీ





(పిఠాపురం, జిఎస్ బి వార్త) : పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బోణీ కొట్టింది. మూడు వార్డుల్లో జనసేన అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. పట్టణంలో 36 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 15వ వార్డు నుంచి కొట్టేటి ఆది లక్ష్మి, 23వ వార్డు నుంచి చెరుకూరి గణపతి ఏకగ్రీవంగా గెలుపొందారు. వీరికి వ్యతిరేకంగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. గెలుపొందిన వారిలో కొట్టేటి ఆదిలక్ష్మి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు పీఏ కొట్టేటి రాజేష్ తల్లి. గత ఎన్నికల్లో కేవలం ఐదు ఓట్లు తేడాతో ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందడం గమనార్హం.

హై డ్రామా : 27వ వార్డు వైకాపా అభ్యర్థి నామినేషన్ ను ఉపసంహరణ విషయంలో హైడ్రామా చోటు చేసుకుంది. తొలుత ఆమె తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఆ వార్డు జనసేన అభ్యర్థి చెక్కపల్లి వీర వినయ్ కుమార్ ఏకగ్రీవంగా గెలుపొందినట్లు జనసేన నాయకులు భావించారు. సంబరాలు చేసుకున్నారు. అయితే నామినేషన్ ఉపసంహరణ గడువు పూర్తి అయ్యాక వైకాపా అభ్యర్థి కే శ్రీరామ్ నామినేషన్ ఉపసంహరించుకున్నారని వైకాపా నాయకులు అభ్యంతరం తెలపడంతో ఉత్కంఠ ఏర్పడింది. చివరికి ఎన్నికల అధికారి రాజేశ్వరరావు నామినేషన్ ఉపసంహరణ ఆమోదించడంతో జనసేన అభ్యర్థి చెక్కపల్లి వీర వినయ్ కుమార్ ఏకగ్రీవంగా గెలుపొందారు. కాగా ఈవిషయమై వైకాపా నాయకులు ముమ్మిడి శ్రీనివాసరావు, రావుల మాధవరావు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

చైర్మన్ స్థానానికి ఐదుగురు: మున్సిపల్ చైర్మన్ బరిలో తుదిపోరుకు ఐదుగురు నిలిచారు. వీరిలో జనసేన పార్టీ నుంచి దానం లాజర్ బాబు, వైకాపా నుంచి పెదపాటి రాజేషు, బీఎస్పీ నుంచి ఖండవల్లి లోవరాజు, కాంగ్రెస్ నుంచి ఖండవల్లి సుబ్బారావు, తెలుగు జనతా పార్టీ నుంచి సామంతుల చినబాబు పోటీలో వున్నారు.

# నామినేషన్ వేసిన టిడిపి ఎంపీపీ అభ్యర్థి జనపరెడ్డి హిమ శైలు సుబ్బారావు




గోకవరం అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : తెలుగుదేశం పార్టీ తరఫున గోకవరం మండల పరిషత్‌శ్రీ అధ్యక్ష అభ్యర్థినిగా ప్రకటించిన కొత్తపల్లి ఒకటవ ఎజ్ఞెఎష గా శ్రీ జనపరెడ్డి సుబ్బారావు భార్య శ్రీమతి జనపరెడ్డి హేమ శైలు గా రు కూటమి తరుపున నామినేషన్ భారీ జనం తో వచ్చి తమ ధ్రువీకరణ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్కు అందజేసి నామినేషన్ వేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందు పలువురు అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుశ్రీ

# రోడ్డు ప్రమాదంలో భవానీ భక్తుల మృతి బాధాకరం

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి - కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ సిటీ అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : తుని మండలం రావికంపాడు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో నలుగురు భవానీ భక్తులు మృతి చెందడం పట్ల కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భవానీ భక్తుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కాలినడకన విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దర్శనానికి వెళ్లే భవానీ భక్తులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు.

# జగ్గంపేట టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి గా జీను మణిబాబు నామినేషన్

## అట్టహాసంగా కార్యక్రమం.. హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




జగ్గంపేట అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : జగ్గంపేట జడ్పీటీసీ స్థానానికి కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీను మణిబాబు నామినేషన్ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. ముందుగా జగ్గంపేట గ్రామదేవత రావులమ్మ అమ్మవారికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ జన సందోహంతో కాకినాడ బయలుదేరి వెళ్లి జిల్లా పరిషత్ భవనంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు, జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై మణిబాబుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో అవకాశం కల్పించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. జగ్గంపేట మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా సేవలో ఉంటానని హామీ ఇచ్చారు. జడ్పిటిసి టిడిపి అభ్యర్థి జీను మణిబాబుని అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం మన ప్రాంత అభివృద్ధికి అన్ని విధాల సహకరించుకుందామని ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, అన్నవరం బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఎస్ఏ గఫూర్, రాయి సాయి, ఉప్పలపాటి బుల్లబ్బు, వేములకొండ జోగారావు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీటీసీ గా నామినేషన్ వేసిన సుంకర




గోకవరం అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : సీనియర్ రాజకీయ నాయకుడు మరియు వైఎన్ఆర్సిపి నాయకుడు సుంకర వెంకటేశ్వరరావు (రమణ ) గోకవరంలోని మూడో ఎంపీటీసీకి మెంబర్గా నామినేషన్ వేయడం జరిగింది మాజీ ఎంపీపీ జడ్పిటిసి కిమామ గారైన సుంకర వెంకటేశ్వరరావు ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తారని పలువురు పేర్కొన్నారు

# ఆత్రేయపురంలో వైసీపీకి బిగ్ షాక్

ఆత్రేయపురం ( జిఎస్బి వార్త) అక్టోబర్ 22: ఆత్రేయపురం మండల వైసీపీ వైస్ ప్రెసిడెంట్ గంటి నాగేశ్వరరావు, పేరవరం మాజీ సర్పంచ్ గంటి విజయ భారతి, తాళ్ళ వీరాస్వామి తమ 20 మంది అనుచరులతో కలిసి గురువారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరినీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ముళ్ళపూడి భాస్కరరావు పసుపు కండువాలు కప్పారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గారు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. రాష్ట్రంతో పాటు గ్రామాల్లోనూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిటికెన సత్యనారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆటపాకాల రామూర్తి,వాకలపూడి వెంకట కృష్ణారావు,పాల్గొన్నారు.



# కత్తిపూడి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.... నలుగురు భవాని భక్తులు మృతి

## గుండెలవిసేలా రోదించిన కుటుంబ సభ్యులు



అన్నవరం, (జి ఎస్ బి వార్త), అక్టోబర్ – 22 : కాకినాడ జిల్లా, శంఖవరం మండలం కత్తిపూడి జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఓవాహనం ఢీకొని నలుగురు భవానీ భక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. విజయనగరం నుండి విజయవాడ ఇంద్రకీలాద్రికి భవానీ మాలలు ధరించిన భక్తబృందం ఓ టూరిస్ట్ బస్సులో బయలుదేరారు. ఈబస్సు కత్తిపూడి జాతీయరహదారి,రావికంపాడు జంక్షన్ చేరేసరికి సాంకేతిక లోపంతో మరమ్మత్తులకు గురైంది. ఈలోపు టీ తాగుటకు కొందరు భక్తులు ఆప్రక్కకు నడుచుకుంటూ వెళ్తుండగా, విశాఖ నుంచి రాజమండ్రి వెళ్తున్న స్కార్పియో వాహనం అతివేగంగా వచ్చి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న భవానీ భక్తులు మరియు ఓ లారీ డ్రైవర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు భవానీ భక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒక లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మృతులు విజయనగరం జిల్లా డెంకాడ గ్రామానికి చెందినవారు. సిరిగిడి ఎర్రయ్య (35), తంలింగాల సీతారాం (36), తాటిపూడి వరప్రసాద్ (36), బోనుల రమణ (52) మృతి చెందగా, వీరి పార్థీవదేహాలవద్ద కుటుంబ సభ్యుల రోధన వర్ణనాతీతం. అన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి ప్రమాద ఘటన తెలుసుకున్న రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘటనపై రవాణా శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు భవానీ భక్తులు మృతి చెందడం అత్యంత బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత అధికారులను మంత్రి కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తీవ్ర సంతాపం కత్తిపూడి జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు భవానీ భక్తులు మృతి చెందడంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం కలిగించాలని ప్రార్థించారు. ప్రమాదంలో ఎవరైనా గాయపడి ఉంటే వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను కోరారు. జాతీయ రహదారులపై ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా వాహనాల వేగ నియంత్రణ, రహదారి భద్రతా నిబంధనల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పీవీఎన్ మాధవ్ ఈసందర్భంగా సూచించారు.

# “శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం” ఆద్వర్యంలో ఘనంగా ‘దుర్గమ్మ’ నిమజ్జనం



అన్నవరం, (జి ఎస్ బి వార్త),అక్టోబర్ –22 : కాకినాడ జిల్లా,అన్నవరం శరన్నవరాత్రుల వేడుకలు పురస్కరించుకుని ఈనెల 11 వ తేదీన “శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం” ఆద్వర్యంలో స్థానిక “ఒంటర్ల రామాలయం” నందు ఏర్పాటు చేసిన “దుర్గమ్మ ప్రతిమకు” పదిరోజులపాటు విశేష పూజలు అనంతరం నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.”శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం సభ్యుల” ఆద్వర్యంలో ప్రతీరోజూ ఉదయం వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం భజనలు, భక్తిగీతాలపన వంటి కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శరన్నవరాత్రులు ముగియడంతో నిమజ్జనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు, యువకులు ఆద్వర్యాన నిమజ్జనం కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై అమ్మవారి విగ్రహాన్ని ఆశీనులు గావించి,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా కాల్పుల నడుమ గ్రామమంతా వైభవంగా ఊరేగింపు నిర్వహించిన అనంతరం పంపాలో ఘనంగా నిమజ్జనం గావించి, “దసరా వేడుకలకు” స్వస్తి పలికారు.

# సత్యదేవున్ని దర్శించిన తెలంగాణా హైకోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ దంపతులు

## పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు



అన్నవరం,(జి ఎస్ బి వార్త),అక్టోబర్ – 22 : శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధికి గురువారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు (హైదరాబాద్) జడ్జి గాడి ప్రవీణ్ కుమార్ కుటుంబ సమేతంగా శ్రీసత్యదేవుని సన్నిధికి విచ్చేసారు. ఆలయం వద్ద వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకగా,దేవస్థానం అధికారులు ఆలయమర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యదేవుని వ్రతం ఆచరించి,ప్రధానాలయంలో స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన వేధ పండితులు వీరికి మహాదాశీర్వచనం గావించి వేధాశీస్సులు అందజేశారు. దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, ఫొటో అందజేశారు. వీరి వెంట పలువురు కోర్టు అధికారులతో పాటు దేవస్థానం సూపరింటెండెంట్ పప్పుల వెంకటరమణ, రిటైర్డ్ ఆర్ఐ భాస్కర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సీఎండీ లే అవుట్ లో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు...



గోకవరం అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి కంబాల శ్రీనివాసరావు గారు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ జల్--జంగల్--జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన విప్లవ వీరుడు, గిరిజన పోరాట యోధుడు కొమరం భీమ్ అన్నారు. నిజాం పాలనలో గిరిజనులు ఎదుర్కొన్న అన్యాయాలు, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

APBIL/26/A4072.
గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక
23-10-2026

# వెంకన్న నిత్య అన్న ప్రసాద వితరణకు విరాళం



ఆత్రేయపురం ( జీఎస్బి వార్త) అక్టోబర్ 22 : హైదరాబాద్ వాస్తవ్యులు తమ్మన శ్రవణ్ , శ్రీమతి గాయత్రి దంపతులు మరియు చిరంజీవి కుషాల్ సూర్య మరియు వారి కుటుంబ సభ్యులు ?101116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు

# దసరా మహోత్సవాల సందర్భంగా వాహనాలను సందర్శించిన ఎమ్మెల్యే



అమలాపురం అక్టోబర్ 22 ( జి ఎస్ బి వార్త ) : చారిత్రక అమలాపురం దసరా ఉత్సవాలను, సంప్రదాయ తాలింఖానా విన్యాసాలను తిలకించి, ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆనందరావు కోనసీమ ప్రత్యేకతను, సాంస్కృతిక ప్రాభవాన్ని చాటే సుప్రసిద్ధ అమలాపురం దసరా మహోత్సవాలు మరియు ప్రాచీన 'చెడీ తాలింఖానా' యుద్ధ విన్యాసాల వేడుకల్లో అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు బుధవారం ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని ప్రముఖ వీధులైన మహిపాల వీధి, నల్లా వీధి, గండువీధి, రవణం మల్లయ్య వీధి, రవణం వీధి, శ్రీరాంపురం మరియు కొంకాపల్లి వీధులలో పర్యటిస్తూ స్థానిక ప్రజలు, యువకులు, ప్రాచీన తాలింఖానా క్రీడాకారులు మరియు కూటమి శ్రేణులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ... అమలాపురం దసరా వేడుకలకు దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సుదీర్ఘమైన, ఘనమైన చరిత్ర ఉందనే విషయాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు. "సుమారు 190 ఏళ్ల క్రితం (1830ల కాలంలో) బ్రిటీష్ పాలనా కాలంలోనే ప్రారంభమైన అమలాపురం దసరా మరియు తాలింఖానా వేడుకలు నాటి స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మాభిమానానికి, దేశభక్తికి ప్రతీకగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరంలో ప్రజల్లో ఐక్యతను, శౌర్యాన్ని పెంపొందించడానికి మన పూర్వీకులు ఈ యుద్ధ కళలను వేదికగా మలుచుకోవడం మన నియోజకవర్గానికి ఎంతో గర్వకారణం. అమలాపురం దసరా కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.. శతాబ్దాలనాటి మన సాంస్కృతిక, పోరాట వారసత్వం" అని కొనియాడారు. నాటి స్వాతంత్ర్య స్ఫూర్తిని, వీరత్వాన్ని పుణికిపుచ్చుకుని నేటి యువత ఈ సంప్రదాయ చెడీ తాలింఖానా విన్యాసాలను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.

# కృష్ణునిపాలెం టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా కొంగరపు రాజు నామినేషన్

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపిన రాజు




గోకవరం:అక్టోబర్ 22జి ఎస్ బి వార్త కృష్ణునిపాలెం గ్రామ టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా కొంగరపు రాజు నామినేషన్ దాఖలు చేశారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు ఈ అవకాశం కల్పించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, రాజు చెరువు చైర్మన్ మండిగ బాలాజీ,ఆర్ డఆర్ కాలనీ పెద్దలు,గ్రామ పెద్దలు కొంగరపు రాజుకు మద్దతిచ్చి బలపరిచినారు. కొంగరపు రాజు కృష్ణునిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా, గోకవరం మండల టీడీపీ మీడియా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. ఆయనకు ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం దక్కడంపై పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పార్టీ నాయకుల ప్రోత్సాహం, గ్రామ పెద్దల మద్దతుతో ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొంగరపు రాజు, తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాననే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఐ. పోలవరం జెడ్పీటీసీ అభ్యర్థిగా సకిలే పద్మావతి ఖరారు

## వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా అధికారిక ప్రకటన చేసిన మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్



ఐ. పోలవరం, అక్టోబర్ 22 (జీఎస్‌బీ వార్త): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గంలోని ఐ. పోలవరం మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా సకిలే పద్మావతి పేరును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. పార్టీ కోఆర్డినేటర్, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఐ. పోలవరం మండల జెడ్పీటీసీ అభ్యర్థి ఎంపిక రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు సకిలే పద్మావతి జెడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలవనున్నారు. ఈ ప్రకటనతో మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహాలకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల కార్యాచరణపై దృష్టి సారించనున్నారు. అభ్యర్థి ఎంపికతో ఐ. పోలవరం మండలంలో స్థానిక రాజకీయ పరిణామాలపై ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ కోరుకొండ సత్యనారాయణ(డిల్లీ నారాయణ) తది తరులు పాల్గొన్నారు

# అమలాపురం వర్షంలోనూ జోరుగా సాగుతున్న ఎంపీటీసీ నామినేషన్లు

అమలాపురం అక్టోబర్ 22( జి ఎస్ బి వార్త) ఎంపిటిసి నామినేషన్ లో భాగంగా రెండో రోజు నామినేషన్ ప్రక్రియ జోరుగా సాగుతోంది పేరూరు 3 లో ఎనమదల జగదీశ్వరి టిడిపి తరపున, పేరూరు 2 నాగ బత్తుల మంగాదేవి తమ నామినేషన్లను వేయడం జరిగింది.




# ఐ. పోలవరం ఎంపీటీసీ-2కు అప్పడి కృష్ణవేణి నామినేషన్

## వైఎస్సార్‌సీపీ నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు



ఐ. పోలవరం, అక్టోబర్ 22 (జీఎస్‌బీ వార్త,): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని ఐ. పోలవరం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ఊపందుకుంది. ఇందులో భాగంగా ఐ. పోలవరం గ్రామ ఎంపీటీసీ-2 స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అప్పడి కృష్ణవేణి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆమె ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, మాజీ సొసైటీ అధ్యక్షుడు విత్తనాల శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోర్లపాటి ప్రసాద్ పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఐ. పోలవరం మండలంలో రాజకీయ కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్నాయి. వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుండటంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకునే అవకాశముంది.

# కూటమి చైర్ పర్సన్ అభ్యర్థి నల్లా శ్రీధర్ ఇంటింటికి ఎన్నికల ప్రచారం



అమలాపురం అక్టోబర్ 22 ( జి.ఎస్.బి వార్త ) : అమలాపురం కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్ మరియు30 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కాలే పవిత్ర పద్మజ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుభాస్కర్ల రామకృష్ణ ,పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు , పెద్దిరెడ్డి రాంబాబు , చిక్కాల అబ్బు , యండమూరి శివకేశవ , కాలే సత్య , వాల్మీకి వీర్రాజు, అప్పన్న భైరవమూర్తి, మద్దుల రవి , పెద్దమల్లు మణికంఠ , యండమూరి సత్తిబాబు , ఘంటసాల వీరబాబు ,కూటమి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ జడ్పిటిసి అభ్యర్థిగా దుర్గా భూలక్ష్మి



గోకవరం అక్టోబర్ 22 జి ఎస్ బి వార్త : గోకవరం మండల జడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున గురువారం నామినేషన్ దాఖలు చేసిన కోలపర్తి దుర్గా భూలక్ష్మి వారితో పాటు నామినేషన్ వేయించడానికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండ శ్రీను బ్లాక్ అధ్యక్షుడు బొల్లం బాపిరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై మహేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# భీమనపల్లి ఎంపీటీసీ--1 టీడీపీ అభ్యర్థిగా జంపన సుమన్ వర్మ నామినేషన్ దాఖలు



అమలాపురం అక్టోబర్ 22 ( జి.ఎస్.బి వార్త ) : ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భీమనపల్లి ఎంపీటీసీ--1 స్థానానికి తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా జంపన సుమన్ వర్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉప్పలగుప్తం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సొసైటీ అధ్యక్షుడు ఆకేటి పెద్ద, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, చీకట్ల నాని తదితర నాయకులు పాల్గొని జంపన సుమన్ వర్మకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి సంఘీభావం ప్రకటించారు. కూటమి శ్రేణుల ఉత్సాహం మధ్య నామినేషన్ కార్యక్రమం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం, గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం తన లక్ష్యమని జంపన సుమన్ వర్మ పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తల సహకారంతో భీమనపల్లి ఎంపీటీసీ--1 ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# జగనన్న ముఖ్యమంత్రి కావడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా

## పాటంశెట్టి సూర్యచంద్ర - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోకవరం అక్టోబర్ 22 : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ వైయస్ జగన్మోహనరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిచే వరకు శక్తివంచలు లేకుండా కృషి చేస్తానని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. శ్రీ తోట నరసింహం గారి ఆధ్వర్యంలో ఈరోజు తాడేపల్లిలో నా భార్య శ్రీదేవితో సహా ముఖ్యమైన అనుచరులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామని, స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తెలిపారు. 2024 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఓటు కోసం వచ్చి అన్ని పనులు చేసేస్తాము మరొకసారి అవకాశం ఇవ్వండి అని మాయమాటలతో మళ్లీ మోసం చేయడానికి ప్రజల వద్దకు వస్తున్న కూటమి నాయకులను నమ్మవద్దని సూర్యచంద్ర ప్రజలను కోరారు. జగ్గంపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన మంచి పనులను గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన విధానాలను ప్రజలకు వివరించాలని సూర్యచంద్ర కోరారు.



# నేటి యువతకి కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి ఆదర్శం

## కొమరం భీమ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు.



దేవీ పట్నం,అక్టోబర్ 22. జి ఎస్ బి వార్త : జల్,జంగిల్,జమీన్ నినాదంతో సామాన్య ఆదివాసీ ప్రజలను చైతన్యం చేసి భూమి,నీరు,అడవి ఆదివాసీలకే సొంతమంటూ ఉద్యమానికి పునాది వేశారు.కావున ఆదివాసీలందరూ ఆదివాసీ హక్కులు,రాజ్యాంగం కల్పించిన చట్టాల పరిరక్షణ కోసం మలిదశ ఉద్యమం ద్వారా ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ ఆలయం దగ్గరలో కొమరం భీమ్ 125 వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...ఆదివాసీ స్వయంపాలన పోరాట యోధుడు కొమరం భీమ్ 125 వ జయంతి అక్టోబరు 22 సమున్నత జోహార్లు అర్పిద్దాం. భారత దేశంలోని ఆదివాసీ భూభాగం అంతటా జయంతినీ జరుపుకుందాం.కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాశీ,ఆదివాసీ ప్రాంతాల్లో భూమి,నీరు,అడవి,స్వయం పాలన,వనరులపై సర్వహక్కులు,సర్వాధికారాలు,స్వయంపాలన అధికారాలు సాధనకై భారత రాజ్యాంగంలోని 5వ,6వ షెడ్యూలను అమలుచేసుకోవడం 1/70 చట్టం కాపాడుకోవటశీ,పటిష్టంగా అమలు చేసుకోవటం ప్రధాన బాధ్యతగా తీసుకొని సమస్త ఆదివాసీ సంఘాలు,మేధావులు,సమస్త ఆదివాసీ ప్రజానీకం భుజం భుజం కలిపి కదులుదాం.కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి,త్యాగానికి మనమందరం నివాళులు ప్రకటిద్దాం.అమర్ రహే కొమరం భీం,అమర్ రహే,జోహార్లు కొమరం భీమ్ జోహార్లు,జోహార్లు అంటూ నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,కొట్టం బన్నీ,ములపర్తి దుర్గ ప్రసాద్,బంధం నాగేశ్వరరావు,బంధం నర్సయమ్మ,భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రచార కార్యదర్శి చవలం విద్యాసాగర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# స్వాల్, మందు పై, రైతులకు మ్యాజిక్ షో ఇంద్రజాల ప్రదర్శన



కాజులూరు( జి ఎస్ బి వార్త) అక్టోబర్ 22 : కాజులూరు మండల చుట్టుపక్కల పలు గ్రామాల్లో . ,,స్వాల్,, కార్పొరేషన్ ద్వారా దిగుబడి మందు గురించి రైతులకు అవగాహన కల్పించడానికి మ్యాజిక్ షో ఇంద్రజాల ప్రదర్శిస్తున్నారు గురువారం ఆర్యవటం గ్రామంలో రైతులను ఉద్దేశించి వరి పంట అధిక దిగుబడికి అనగా ,,జాదుకి చడి. అబ్ చంమ్కెకి కిస్మత్,, పంట కంకి వేసేటువంటి టైంలో ఎరిన్ మందు వేయడం వలన కంకిపాలు బలంగా చేరి వడ్లు గట్టిపడి వడ్లు నాణ్యత బాగా ఉంటుంది అలాగే వరి బంగారు రంగులో మెరిసిపోతూ నాణ్యతతో వరిపంట పండుతుంది. ఈ మందును వాడడం వల్ల అధిక దిగుబడి రావడం నాణ్యత బాగా ఉండటం శిలీంధ్ర నాశిని ఎటువంటి తెగులు రానీయకుండా పంట బంగారపు రంగు ఛాయలో మెరిసిపోతూ మంచి నాణ్యత తోటి దిగుబడి వచ్చును వరి పంట నాణ్యతతో పంట దిగుబడి రావడం వల్ల రైతులు ఆర్థికంగా బాగుంటారు కావున స్మాల్ వారి ,,ఎరిన్,, మందు ఎకరాకు 800 గ్రాములు వాడాలి మంచి దిగుబడి వచ్చి రైతులకు ఉపయోగపడుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కడప మెజీషియన్ వై హరేరామ్ తన మ్యాజిక్ ప్రదర్శన తోటి రైతులను ప్రజలను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ఆర్ ఎం చుట్టుపక్కల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ అభ్యర్థి ముషిణి మణి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన గిడుగు రుద్రరాజు



అమలాపురం అక్టోబర్ 22( జి ఎస్ బి వార్త ): అమలాపురం హైస్కూల్ సెంటర్ వద్ద చైర్మన్ అభ్యర్థి ముషిణి మణి ఎన్నికల ప్రజారాన్ని సిడబ్ల్యుసి మెంబర్, మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ. శ్రీ గిడుగు రుద్ర రాజు ప్రారంభించారు. ఇంటింటికి, హై స్కూల్ సెంటర్లో ప్రతి షాప్ కి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు శ్రీ కొత్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసిని రామకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ దేవరపల్లి రాజేంద్ర బాబు, వాకపల్లి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, డబ్బ్యూ. ఏ. జె. రెడ్డి బాబు, ఎల్లమెల్లి వెంకటేశ్వరరావు, ఎల్లమెల్లి ధనరాజు, ముసిని సురేష్, తదితరులు పాల్గొన్నారు

# పాత ఇంజరం ఎంపీటీసీ బరిలో బీర సుబ్బలక్ష్మి

## వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఘనంగా నామినేషన్ దాఖలు



ఐ. పోలవరం, అక్టోబర్ 22 (జీఎస్‌బీ వార్త): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గం ఐ. పోలవరం మండలం పాత ఇంజరం ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీర సుబ్బలక్ష్మి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆమె నామినేషన్ వేయడంతో పాత ఇంజరం గ్రామంలో రాజకీయ సందడి నెలకొంది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థుల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేపూడి కృపా వరప్రసాద్, మాజీ ఎంపీపీ మోర్తా మిరియం జ్యోతి, చప్పిడి బుజ్జి తదితర పార్టీ నాయకులు పాల్గొని బీర సుబ్బలక్ష్మికి మద్దతు తెలిపారు. పాత ఇంజరం ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ తరఫున బీర సుబ్బలక్ష్మి పోటీకి సిద్ధం కావడంతో స్థానికంగా ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# సినీ కబుర్లు

## జైలర్ 2 కలెక్షన్స్.. ఎంతవరకు వచ్చాయంటే?



సూపర్ స్టార్ రజనీకాంత్ కు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రేజ్ మరోసారి 'జైలర్ 2'తో కనిపిస్తోంది. ఆ సినిమా హక్కులను భారీ ధరకు కొనుగోలు చేసిన యంగ్ ప్రొడ్యూసర్ నాగవంశీ జాక్ పాట్ కొట్టినట్లే కనిపిస్తోంది. ఎందుకంటే ఇన్వెస్ట్మెంట్ ను వెనక్కి తెచ్చుకోవడానికి ఆ సినిమా ఎక్కువ సమయం తీసుకోలేదు. ఫస్ట్ పార్ట్ కంటే ఒక్కరోజు ముందుగానే బ్రేక్ ఈవెన్ మార్కును అందుకున్నట్లు ఇప్పుడు తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మించిన ఆ సీక్వెల్ తెలుగు రాష్ట్రాల్లో మంచి వసూళ్లు సాధిస్తోంది. రజనీకాంత్ మాస్ సీన్లు, అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ ప్రేక్షకులను ఆకట్టుకోవడం, దసరా హాలీడేస్ కలిసిరావడం సినిమాకు ప్లస్ అయ్యాయి. దీంతో తెలుగు హక్కుల కోసం పెట్టిన మొత్తాన్ని వారం రోజుల్లోపే వెనక్కి తెచ్చుకోగలిగింది. తెలుగు రాష్ట్రాల్లో 'జైలర్ 2' వసూళ్ల వివరాలు ఇవే!

నైజాం: రూ.18 కోట్లు సీడెడ్:
రూ.6.56 కోట్లు
ఉత్తరాంధ్ర: రూ.5.22 కోట్లు
గుంటూరు: రూ.3.02 కోట్లు
కృష్ణా: రూ.2.94 కోట్లు
తూర్పు గోదావరి: రూ.2.74 కోట్లు
పశ్చిమ గోదావరి: రూ.1.90 కోట్లు

నెల్లూరు: రూ.1.66 కోట్లు మొత్తం ఏడు రోజుల షేర్: రూ.42.04 కోట్లు తెలుగు రాష్ట్రాల రైట్స్ వాల్యూ: సుమారు రూ.42 కోట్లు ఆ లెక్కల ప్రకారం, సినిమా మొదటి వారంలోనే ఇన్వెస్ట్మెంట్ మొత్తాన్ని రాబట్టేసింది. ముఖ్యంగా నైజాం ప్రాంతం నుంచి రూ.18 కోట్ల షేర్ రావడం గమనించాల్సిన విషయం. మొత్తం వసూళ్లలో ఆ ఏరియా పర్సంటేజ్ ఎక్కువగా ఉంది. మిగతా ప్రాంతాల్లో కూడా సినిమా మంచి వసూళ్లు సాధించడంతో బ్రేక్ ఈవెన్ టార్గెట్ ను ఈజీగా అందుకుందని చెప్పాలి. అయితే నాగవంశీ.. ఫస్ట్ పార్టుతో పోలిస్తే రెండో భాగం హక్కుల కోసం ఎక్కువ మొత్తం పెట్టాల్సి వచ్చింది. అయినా వసూళు వేగంగా రావడంతో ఇన్వెస్ట్మెంట్ రిస్క్ తగ్గింది. మొదటి జైలర్ తెలుగు రాష్ట్రాల్లో బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి ఏడు రోజులు తీసుకోగా, రెండో పార్టు ఆరు రోజుల్లోనే ఆ మార్కును అందుకున్నట్లు ట్రేడ్ పండితులు చెబుతున్నారు. అంటే ఒక్కరోజు ముందుగానే పెట్టుబడి వెనక్కి వచ్చినట్టే! ఇక బ్రేక్ ఈవెన్ సాధించడమే ఫైనల్ సక్సెస్ కాదు. సినిమా చివరి వరకు ఎంత వసూలు చేస్తుందనేదే డిస్ట్రిబ్యూటర్లకు వచ్చే అసలు లాభాన్ని డిసైడ్ చేస్తుంది. ప్రస్తుతం ఉన్న స్పీడ్ కంటిన్యూ అయితే జైలర్ 2 తెలుగు రాష్ట్రాల్లో రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్ల వరకు లాభాన్ని అందించే అవకాశం ఉందని అంచనాలు వినిపిస్తున్నాయి. ఫైనల్ కౌంట్ బట్టి ప్రాఫిట్ లెక్క మారుతుంది. సాధారణంగా డబ్బింగ్ సినిమాలకు తెలుగు మార్కెట్ లో ఇంత భారీ మొత్తాన్ని ఇన్వెస్ట్మెంట్ గా పెట్టడం ఒక సవాలే. కానీ రజనీపై ఉన్న నమ్మకం, సినిమాకు వస్తున్న రెస్పాన్స్ నాగవంశీకి కలిసొచ్చాయి. ఫస్ట్ పార్ట్ క్రియేట్ చేసిన ఎఫెక్ట్ ను రెండో పార్ట్ కూడా కంటిన్యూ చేస్తోంది. మరి తొలి వారంలోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్ అందుకున్న ఆ మూవీ.. చివరికి ఎంత లాభాన్ని అందిస్తుందో చూడాలి.

## అల్లు అర్జున్ తిట్టడనే నమ్మకంతో.. విజయ్ దేవరకొండ కాల్!



టాలీవుడ్‌లో యంగ్ హీరోల మధ్య ఉన్న సన్నిహిత్యం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒకప్పుడుతో పోల్చితే స్టార్ హీరోల మధ్య స్నేహ భావం బాగుంది. రెగ్యులర్‌గా పార్టీలకు హాజరు అవుతూ, ఒకరి సినిమాల గురించి మరొకరు స్పందిస్తూ, ఒకరి సినిమాల ప్రమోషన్‌లో మరొకరు పాల్గొనడం ద్వారా ఒక మంచి వాతావరణం క్రియేట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో మాత్రం కొందరు హీరోల ఫ్యాన్స్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, ఒక హీరో ఫ్యాన్స్ మరో హీరోను తక్కువ చేస్తూ మాట్లాడుకోవడం, ట్రోల్స్ చేసుకోవడం చేస్తూ ఉంటారు. రియాల్టీకి వస్తే ఆయా హీరోలు మంచి స్నేహితులుగా మసులుకుంటున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్‌ల మధ్య సాగిన సంభాషణలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఉందని వెల్లడి అయింది. ఈ సంఘటన కాఫీ విత్ కరణ్ సీజన్ 9 లో చోటు చేసుకుంది. కరణ్ జోహార్ టాక్ షో లో.... కరణ్ జోహార్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న కాఫీ విత్ కరణ్ సీజన్ 9 లో ఇటీవల విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా పాల్గొన్నారు, రణబాలి సినిమా ప్రమోషన్‌లో భాగంగా కాఫీ విత్ కరణ్ టాక్ షో లో పాల్గొన్నారు. ఆ సమయంలో పలు ఆసక్తికర విషయాలను కరణ్ తో షేర్ చేసుకున్నారు. తాజాగా జియో హాట్ స్టార్ లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల కాఫీ విత్ కరణ్ ఎపిసోడ్ స్ట్రీమింగ్ అయింది. ఎపిసోడ్ స్ట్రీమింగ్ అయిన వెంటనే చాలా మంది అందులోని చిన్న చిన్న బిట్స్ ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తున్నారు. ఎక్కువ శాతం మంది అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ కాల్ చేసిన వీడియో బిట్ ను షేర్ చేస్తున్నారు. అల్లు అర్జున్‌తో విజయ్ దేవరకొండ మాట్లాడిన ఫోన్ కాల్ కి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అల్లు అర్జున్‌కి విజయ్ దేవరకొండతో ఉన్న సన్నిహిత్యం ఏంటి అనేది ఈ ఘటనతో వెల్లడి అయింది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల షో... విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల కాఫీ విత్ కరణ్ ఎపిసోడ్ రాత్రి సమయంలో షూట్ జరిగింది. రాత్రి 11 గంటల సమయంలో ఒక స్టార్‌కి ఫోన్ చేయమంటూ కరణ్ అడిగిన సమయంలో విజయ్ దేవరకొండ ఆలోచించి అల్లు అర్జున్‌కి కాల్ చేశాడు. ఆ సమయంలో అల్లు అర్జున్‌కి ఫోన్ చేస్తేనే తిట్టకుండా ఫోన్ ఎత్తి మాట్లాడుతాడనే ఉద్దేశంతో విజయ్ దేవరకొండ ఆయనకు కాల్ చేసినట్లుగా చెప్పుకొచ్చాడు. బన్నీ అన్నా అంటూ విజయ్ దేవరకొండ చాలా సమయంలో అల్లు అర్జున్‌తో మాట్లాడాడు. పడుకున్నారా అంటూ మొదట ప్రశ్నించి, ఆ తర్వాత తాను కరణ్ జోహార్ టాక్ షో లో ఉన్నట్లుగా చెప్పాడు. కరణ్ జోహార్ చెప్పడం వల్ల ఫోన్ చేయాల్సి వచ్చిందని అన్నాడు. పక్కనే ఉన్న కరణ్ జోహార్ సైతం అల్లు అర్జున్ తో మాట్లాడాడు. ఇక రష్మిక మందన్న సైతం పక్కన ఉన్న విషయాన్ని గుర్తించిన అల్లు అర్జున్ ఆమెతోనూ మాట్లాడాడు. రష్మిక ఎందుకు మొదట తనకు ఫోన్ చేయలేదని ప్రశ్నించాడు. అప్పుడు రష్మిక నేను చేద్దామని అనుకున్నాను, విజయ్ వద్దు అన్నాడని సరదాగా చెప్పింది. మొత్తానికి అల్లు అర్జున్‌తో విజయ్, రష్మిక లు కరణ్ షో కోసం చాలా సమయం మాట్లాడారు. అల్లు అర్జున్‌తో విజయ్ దేవరకొండ ఫోన్ కాల్... సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయం గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రష్మిక మందన్న పట్ల విజయ్ దేవరకొండ ప్రవర్తను చాలా మంది ట్రోల్ చేస్తున్నారు. క్రేజ్ లో విజయ్ దేవరకొండ కంటే రష్మిక మందన్న ముందు ఉంటుంది, ఆమె కెరీర్ చూసుకున్నా ఎక్కడో ఉంది, అయినా కూడా రష్మికను విజయ్ చిన్నచూపు చూసినట్లుగా ప్రవర్తిస్తున్నాడు అంటూ కొందరు కొన్ని సాక్ష్యాలు పెట్టి మరీ టార్గెట్ చేస్తున్నారు. అయితే రష్మిక మందన్న మాత్రం విజయ్ పై చాలా ప్రేమను కనబర్చుతూ మాట్లాడే విధానం ముచ్చటేస్తుంది. ఇటీవల ఇద్దరు కలిసి బతుకమ్మ ఆడటం, రష్మిక వెంట అన్ని విధాలుగా విజయ్ ఉండటం మనం చూడవచ్చు. కనుక ఈ విషయంలో ఇద్దరి మధ్య ఎలాంటి ఇబ్బంది లేదు. సోషల్ మీడియాలో కొందరు కావాలనే కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్లుగా వ్యవహరిస్తున్నారు అని విజయ్-రష్మికల ఫ్యాన్స్ అంటున్నారు.

## సుకుమార్ శిష్యుల్లో మరోకరు తెరపైకి!



టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ల బాటలో పయనిస్తున్న సుకుమార్ స్కూల్ నుంచి మరో టాలెంటెడ్ అసిస్టెంట్ డైరెక్టర్ త్వరలోనే మెగాఫోన్ పట్టనున్నారు. ఇప్పటికే సుకుమార్ శిష్య బృందం నుంచి బుచ్చిబాబు సానా, శ్రీకాంత్ ఓదెల, కార్తీక్ దండు వంటి దర్శకులు ఇండస్ట్రీలో సంచలనాలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కోవలోనే మరో యువ సంచలనం దర్శకుడిగా అరంగేట్రం చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాడు. తాజా సమాచారం ప్రకారం ఈసారి బయటి నిర్మాతల కోసం కాకుండా నేరుగా సుకుమార్ సొంత నిర్మాణ సంస్థ అయిన సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లోనే ఈ కొత్త ప్రాజెక్ట్ లాంచ్ కానుందని తెలుస్తోంది. డైరెక్షన్ ఛాన్స్ ఇవ్వడమే కాకుండా తన శిష్యులకు ప్రొడక్షన్ పరంగా కూడా పూర్తి భరోసా కల్పిస్తూ ప్రోత్సహించడంలో సుకుమార్ ఎప్పుడూ ముందుంటారు. ఈ క్రమంలోనే తదుపరి చిత్రాన్ని సొంత బేనర్‌లోనే నిర్మించాలని సుకుమార్ నిర్ణయించుకు న్నట్లు తెలుస్తోంది. కొత్త దర్శకుడికి సంబంధించి ఇండస్ట్రీ వర్గాలలో మరో ఆసక్తికరమైన విషయం వైరల్ అవుతోంది. ఆయన మరెవరో కాదు. సుకుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ -పుష్ప- చిత్రానికి కీలకమైన విభాగంలో పనిచేసిన వ్యక్తి అని సమాచారం. -పుష్ప- సెట్స్‌లో సుకుమార్ వర్కింగ్ స్టైల్‌ను దగ్గరుండి గమనించి.. సినిమా మేకింగ్ మెళకువలను పూర్తిగా ఒంటబట్టించుకున్న యువకుడు పక్కా కమర్షియల్ స్క్రిప్ట్‌తో దర్శకుడిగా ప్రమోట్ అవుతున్నాడు. వచ్చే ఏడాది లో ఈ సినిమా అధికారికంగా పట్టాలెక్కేలా సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం స్క్రిప్ట్‌కు సంబంధించిన తుది మెరుగులు దిద్దే పనిలో ఉన్న ఆ యువ దర్శకుడు త్వరలోనే ప్రీ-ప్రొడక్షన్ పనులను కూడా ప్రారంభించనున్నారుట. -పుష్ప- లాంటి భారీ ప్రాజెక్ట్‌కు పనిచేసిన అనుభవం ఉండటంతో ఆయన టేకింగ్ .. మేకింగ్ విజన్ డిఫరెంట్‌గా ఉంటుందని చెప్పొచ్చు. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ అంటేనే కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలకు పెద్ద పీట వేస్తారు. అలాంటి సంస్థలో ఈ సినిమా వస్తుండటంతో అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. కమర్షియల్ హంగులే కాకుండా ప్రేక్షకులను ఆలోచింపజేసేలా బలమైన కథాంశంతో ఈ చిత్రం రూపుదిద్దుకోనుందని తెలుస్తోంది. సుకుమార్ పర్యవేక్షణలో తెరకెక్కుతుండటంతో ప్రాజెక్ట్‌పై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి బజ్ క్రియేట్ అయింది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన హీరో, నటీనటులు , సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. గురు-శిష్యుల కాంబినేషన్ లో పట్టాలెక్కుతున్న కొత్త చిత్రం టాలీవుడ్‌లో మరో విజయం సాధించడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి సక్కు మాష్టారు స్కూల్ నుంచి వస్తోన్న కొత్త ప్రతిభ ఎంతవరకు అంచనాలను అందుకుంటుందో చూడాలి.

## స్టార్ హీరోయిన్లకు తమతో నటించే చిన్న ఆర్టిస్టులంటే అంత చులకన భావమా!



మీడియా ముందు కనిపించేవన్నీ నిజాలు కాకపోవచ్చు. కొంతమంది హీరోయిన్లు మీడియా ముందు చాలా బాగా మాట్లాడినా, తెరవెనుక వారి ప్రవర్తన ఎలా ఉంటుందో చాలామందికి తెలియదు. బయటకు కాస్త గంభీరంగా కనిపించే కొంతమంది వ్యక్తులు నిజ జీవితంలో మంచివారై ఉండవచ్చు. ఏదైనా సినిమాల్లో ఉన్న వాళ్లకే అలానే తోటి నటులకే ఎక్కువగా తెలుస్తూ ఉంటుంది. ముఖ్యంగా స్టార్ హీరోయిన్లు తమతో పాటు నటించే చిన్న ఆర్టిస్టులతో ఎలా ప్రవర్తిస్తారనే సందేహం చాలామందికి ఉంటుంది. ఈ క్రమంలో వైష్ణవి చైతన్య చెప్పిన కొన్ని విషయాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అలా వైకుంఠపురములో వంటి సినిమాల్లో చిన్న పాత్రలు చేస్తూ వచ్చిన వైష్ణవి చైతన్య, ఆ తర్వాత బేబీ సినిమాతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా సూపర్ హిట్ కావడంతో ఆమెకు హీరోయిన్‌గా అవకాశాలు వచ్చాయి. అయితే.. అంతకుముందు యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్స్‌తో పాటు కొన్ని సినిమాల్లో హీరోయిన్ల పక్కన చిన్న పాత్రల్లో కనిపించింది. బేబీ సినిమా తర్వాత వైష్ణవి చైతన్య పలు సినిమాల్లో నటించింది. ఇటీవల ఆనంద్ దేవరకొండతో కలిసి ఎపిక్ చిత్రంలోనూ హీరోయిన్‌గా కనిపించింది. కానీ ఈ సినిమాలు ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందించలేకపోయాయి. ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో వైష్ణవి చైతన్య చెప్పిన విషయాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గతంలో తాను చిన్న పాత్రలు చేస్తున్న సమయంలో ఎదురైన ఓ అనుభవాన్ని ఆమె ఈ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. ఒకసారి షూటింగ్ సమయంలో తనకు అత్యవసరంగా వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి వచ్చిందని వైష్ణవి తెలిపింది. చిన్న పాత్రలు చేసే ఆర్టిస్టులకు ప్రత్యేకంగా కారవాన్లు ఉండవని, అందువల్ల షూటింగ్ సమయంలో వాష్‌రూమ్ ఉపయోగించుకోవడం కొన్నిసార్లు ఇబ్బందిగా ఉంటుందని చెప్పింది. సెట్స్‌లో ఉన్న వాష్‌రూమ్‌లు అందరూ ఉపయోగించేవి కావడంతో తనకు ఇబ్బంది ఎదురైందని చెప్పుకొచ్చింది. దీంతో అక్కడే ఉన్న ఓ సీనియర్ నటిని కలిసి.. ఆమె కారవాన్‌ను ఉపయోగించుకోవచ్చా అని అడిగిందట. అందుకు ఆ నటి వెంటనే మొహం పైనే నో అని చెప్పి..నిరాకరించిందని వైష్ణవి చెప్పింది. తన కారవాన్‌ను మరొకరు ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించడంతో పాటు, అవసరమైతే అసిస్టెంట్ డైరెక్టర్‌ను అడగాలని చెప్పిందని తెలిపింది. ఆ సమయంలో ఆ మాటలు తనను బాధించాయని.. అయితే అప్పుడు తాను ఏమీ చేయలేకపోయానని.. కేవలం ఏర్పు వచ్చిందని.. వైష్ణవి గుర్తుచేసుకుంది. ఇప్పుడు హీరోయిన్‌గా మారిన తర్వాత తనకు ప్రత్యేకంగా కారవాన్ ఉండటంతో ఎంతో సంతోషంగా ఉందని చెప్పింది. జీవితంలో ఏదీ రాత్రికి రాత్రే సాధ్యం కాదని, ఎన్నో కష్టాలు పడిన తర్వాతే ఎదుగుదల ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. ఈ ఇంటర్వ్యూ చూసిన పలువురు ప్రేక్షకులు, స్టార్ హీరోయిన్లు తమతో కలిసి నటించే చిన్న ఆర్టిస్టులతో ఇంతలా ప్రవర్తిస్తారా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక వైష్ణవితో ప్రవర్తించిన ఆ హీరోయిన్ ఎవరు అని కూడా తెగ కామెంట్లు పెడుతున్నారు.

## BO ఫైట్‌కి తండ్రి కొడుకులు రెడీ..!

అన్ని భాషల ఇండస్ట్రీస్ నుంచి ప్రతి వారం సినిమాలు రావడం మనం చూస్తూనే ఉన్నాం. కొన్ని సార్లు వారంలో ఒక్క సినిమా మాత్రమే విడుదలైతే కొన్ని సార్లు వారంలో అయిదు, పది సినిమాలు విడుదలైన సందర్భాలు ఉన్నాయి. ఒక వారంలో సినిమాలు విడుదల కాకుండా ఉండటం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. కొన్నిసార్లు బాక్సాఫీస్ ఫైట్ చాలా ఆసక్తికరంగా సాగుతుంది. ఒకే ఫ్యామిలీకి చెందిన హీరోల సినిమాలు లేదా ఒకే బ్యానర్ నుంచి రూపొందిన సినిమాలు ఒకే వారంలో విడుదల కావడం చూస్తూ ఉంటాం. అయితే తండ్రి కొడుకుల సినిమాలు ఒకే వారంలో అది కూడా ఒకే రోజు విడుదల కావడం మనం చూడలేదు. ఈ మధ్య కాలంలో ఏ తండ్రి, కొడుకు సినిమాలు ఒకే రోజు విడుదల కాలేదు. కలిసి నటించిన సినిమాలతో తండ్రి కొడుకులు రావడం చూశాం, కానీ విడివిడిగా నటించిన సినిమాలతో ఒకే రోజు రావడం మాత్రం చూడలేదు. ఆకాశంలో ఒక తార సినిమాతో... నవంబర్ 20 ఆ అరుదైన ఘట్టంకు వేదిక కాబోతుంది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన 'ఆకాశంలో ఒక తార' సినిమా నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రోమో వచ్చి అంచనాలు పెంచింది. ఒక సాధారణ యువతి ఎలా అంతరిక్షం వరకు వెళ్లింది అనేది కథ. ఈ కథలో ఆ యువతి భర్తగా దుల్కర్ సల్మాన్ కనిపించబోతున్నాడు. ఆకాశంలో ఒక తార అనే టైటిల్‌తో కేవలం తెలుగులో మాత్రమే కాకుండా అన్ని భాషల్లోనూ ముఖ్యంగా సౌత్‌లోని అన్ని భాషల్లోనూ ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. తెలుగులో కచ్చితంగా మంచి వసూళ్లు రాబట్టడం ఖాయం. కానీ తమిళ్, మలయాళంలో 'ఓం' సినిమా పోటీకి రాబోతున్న కారణంగా కచ్చితంగా గడ్డు పరిస్థితి ఎదుర్కోవాల్సి రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ధనుష్ హీరోగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఓం సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాలో మమ్ముట్టి ప్రత్యేక పాత్రలో కనిపించబోతున్నాడు. మలయాళంలో ఓం సినిమాను మమ్ముట్టీ సినిమాగానే ప్రమోట్ చేస్తున్నారు. అందుకే ఓం సినిమాకు అక్కడ కచ్చితంగా భారీ ఓపెనింగ్స్ దక్కే అవకాశాలు ఉన్నాయి. మెగాస్టార్ మమ్ముట్టీ సినిమా అనగానే మలయాళ ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు ఓం సినిమాకు మలయాళంలో కచ్చితంగా భారీ ఓపెనింగ్స్ ఉంటాయి. ఇక ధనుష్ సినిమా కావడంతో తమిళనాట ఓం సినిమా మినిమం గ్యారెంటీ హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కనుక తమిళనాడు, కేరళలో ఓం సినిమా



కచ్చితంగా సాలిడ్ ఓపెనింగ్స్ ను దక్కించుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఓం ఏ మేరకు సత్తా చాటుతుంది అనేది చూడాలి. మమ్ముట్టీ వర్సెస్ దుల్కర్ సల్మాన్ సినిమాలు... బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫైట్ కి ఓం తో మమ్ముట్టీ, ఆకాశంలో ఒక తార సినిమాతో దుల్కర్ సల్మాన్ రెడీగా ఉన్నారు. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. ఒకే రోజు విడుదల వల్ల కచ్చితంగా రెండు సినిమాలకు బాక్సాఫీస్ వద్ద ఎంతో కొంత నష్టం తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తండ్రి కొడుకుల సినిమాలను ఒకే రోజు విడుదల చేయాలని ప్లాన్ చేసిన నిర్మాతలకు మమ్ముట్టీ, దుల్కర్ ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకే సారి ఈ రెండు సినిమాల విడుదల వల్ల ఫ్యాన్స్ కు భారం అని కూడా కొందరు అంటున్నారు. రెండు సినిమాల ఓపెనింగ్స్ హోరా హోరీగా ఉండనున్నాయి. అయితే లాంగ్ రన్‌లో మాత్రం కంటెంట్ ఆధారంగానే సినిమాలు నడుస్తాయి. కనుక ఓం, ఆకాశంలో ఒక తార సినిమాల ఫలితాలు వాటి కంటెంట్ పై ఆధారపడి ఉంటాయి. ధనుష్ మూవీ అంటే మంచి కంటెంట్ ఓరియంటెడ్ అంటారు. ఇక దుల్కర్ సైతం మంచి సబ్జెక్ట్ ను ఎంపిక చేసుకుని చేస్తాడు. కనుక ఈ తండ్రి కొడుకుల బాక్సాఫీస్ ఫైట్ లో ఎవరిది పై చేయి అవుతుంది అనేది చూడాలంటే నవంబర్ 20 వరకు వెయిట్ చేయాల్సిందే.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Won't Win Elections Till 2030: Amit Shah Slams Rahul Gandhi



New Delhi: Launching a scathing attack on the Opposition, Union Home Minister Amit Shah on Thursday asserted that the Congress party would not be able to win elections even by 2030 due to its “negative politics”. He accused Rahul Gandhi of raising “vote theft” allegations to safeguard the vote bank of infiltrators, while warning AAP national convener Arvind Kejriwal that his party would be “rooted out” of Punjab.

Shah also targeted AAP national convener Arvind Kejriwal, asserting that people would deliver a “befitting reply” by voting out the Aam Aadmi Party government in Punjab. Addressing a gathering in the national capital, the Home Minister dismissed the Congress party’s repeated questions about the neutrality of the Election Commission of India (ECI), remarking that the grand old party blames democratic institutions only when it loses elections.

“I want to tell Rahul Gandhi that you want to save the votes of infiltrators by levelling allegations of vote theft. The Congress has not been elected in several states for decades, and this trend began long before PM Modi came to power,” Shah said. Taking a swipe at Congress’s electoral fortunes, Shah added, “The way you are pursuing negative politics, I want to tell you that you will not be able to win elections even by 2030... Where you win, the Election Commission is doing well, but whenever you lose, the Election Commission is deemed faulty. If you can hear my words, remember that your turn will not come for the next 30 years.”

Turning his attention to AAP supremo Arvind Kejriwal, Shah accused the former Delhi Chief Minister of focusing on protests while neglecting basic civic governance in the national capital. “I want to tell Kejriwal that the people will give you a befitting reply by rooting out the AAP government from Punjab. You only engaged in politics through agitations and protests. You did nothing to clear the towering heaps of garbage from Delhi,” the Home Minister said.

Highlighting the Central government’s efforts to clear the capital’s landfill sites, Shah added, “We are working tirelessly in this direction. In a very short span of time, these garbage dump locations will be transformed into beautiful public gardens.” Shah inaugurated and laid the foundation stones for 43 Delhi Jal Board (DJB) projects worth ?8,941 crore, aimed at revitalising and cleaning the Yamuna River. He emphasised that the newly launched initiatives would serve as the backbone of the river’s comprehensive rejuvenation and improve the city’s drinking water infrastructure. “Today, I am here among you in Dwarka for the inauguration and groundbreaking ceremonies of significant projects worth ?9,000 crore, aimed at the purification of the Yamuna. These projects serve as the backbone for the cleaning of the Yamuna,” Shah said. He added that soon after the formation of the government in Delhi, Prime Minister Narendra Modi convened a meeting within the first month and presented his vision for cleaning the Yamuna to the Delhi government and the Ministry of Home Affairs. “In such a short span, we have already covered more than 40% of the journey toward this goal. Today, these projects, worth ?9,000 crore and encompassing both the treatment of wastewater and various initiatives related to drinking water, are being inaugurated and initiated through groundbreaking ceremonies, thanks to the efforts of Rekha Gupta and Pravesh Verma,” he said.

## Chhattisgarh: Surrendered Maoist Ends Life at Naxal Rehab Centre

Raipur: A surrendered Maoist on Wednesday died allegedly by suicide at the rehabilitation Centre in Bijapur under south Bastar in Chhattisgarh, police said. This was the first such incident reported in Bastar. Twenty-six-year-old Narsu Boddy alias Naiti was found hanging at the rehabilitation Centre opened for surrendered Maoists at district headquarters of Bijapur, a senior district police officer said. He had been undergoing skill development training at the Centre since July 23, the police officer said. “The cause of his death by suicide is yet to be ascertained”, the police officer said. A team of officials from the Forensic Science Laboratory (FSL) as well as police rushed to the spot after receiving the information about the incident. A case has been registered and a probe into the incident is on, police said.



## Sonia Gandhi Joins Instagram, Shares First Look of Her Book




New Delhi: Congress Parliamentary Party (CPP) Chairperson Sonia Gandhi joined the social media platform Instagram on Thursday and shared her first video, offering a first look at her upcoming memoir, Belonging: A Journey of Love. In her first Instagram post, Sonia Gandhi expressed gratitude while sharing the book’s first look. “Hello everyone, I’m truly grateful to share this moment with you all; the first look of Belonging: A Journey of Love,” she wrote in the caption.

“It is a story of love, duty, loss and finding a place to belong. I look forward to sharing it with you,” the post read. The memoir chronicles Sonia Gandhi’s journey, from her childhood in post-war Italy and the romance that brought her to India to the personal losses that profoundly shaped her life and her relationship with her adopted country.

In the memoir, the 79-year-old Congress veteran, who holds the distinction of being the party’s longest-serving president, revisits her childhood in Italy and her relationship with former Prime Minister Rajiv Gandhi during their time at Cambridge. She also reflects on the assassinations of her mother-in-law, former Prime Minister Indira Gandhi, and her husband, Rajiv Gandhi. Publisher Alfred A. Knopf announced on August 18 that Belonging: A Journey of Love would be published on November 10.

Alfred A. Knopf is an imprint of the Knopf Doubleday Publishing Group, a division of Penguin Random House, LLC. Its parent company is Bertelsmann AG, an international media company. Born in Italy, Sonia Gandhi was a 19-year-old student in Cambridge, England, when she met Rajiv Gandhi in 1965. The couple married on February 25, 1968. Recently, on the 82nd birth anniversary of his father and former Prime Minister Rajiv Gandhi, Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi expressed excitement about his mother’s book. “I am happy, and so proud, that your story—‘Belonging: A Journey of Love’—will finally be read by the millions of people who love you. I know how hard it was for someone as private as you to tell the world your beautiful story. Today, on his birthday, I can see Papa smiling and looking down proudly at his beautiful Sonia,” Rahul Gandhi said.

## Indian Embassy Issues Advisory for Nationals in France Amid Protests




The Embassy of India in France has issued an advisory for Indian nationals residing in the country and those planning to travel there, urging them to remain vigilant amid recent developments and localised curfews. In its advisory, the Embassy asked Indian nationals to exercise due caution, avoid large gatherings and crowded places where protests are taking place, and follow instructions and advisories issued by local French authorities.

The Embassy also urged Indian nationals to stay informed through local news outlets and follow official updates available on the French government's website at gouvernement.fr. It further advised travellers to check for public transport disruptions through the official Paris public transport website, ratp.fr. For emergency assistance, Indian nationals can contact the Embassy of India in Paris at +33 6 48 34 00 63 or email cons.paris@mea.gov.in. They can also reach the Consulate General of India in Marseille at +33 7 43 16 25 59 or email cgo.marseille@mea.gov.in. The advisory comes amid developments in France that have prompted authorities to impose localised curfews and led the Indian Embassy to urge citizens to prioritise their safety and remain alert.

## Vijay Deverakonda On Skin Show Pressures: ‘Actresses Should Stand Firm’




Rashmika Mandanna and Vijay Deverakonda have opened up about the pressure actresses sometimes face to wear revealing outfits in commercial films, with Vijay urging them to stand their ground and refuse anything that makes them uncomfortable. During a candid conversation with Karan Johar on Koffee with Karan, the duo were asked about Janhvi Kapoor’s role and the controversy surrounding her skin show in Peddi, prompting a discussion about the expectations placed on actresses in the film industry.

Rashmika admitted that certain commercial films demand revealing costumes as part of their presentation. However, she made it clear that she would not agree to anything that goes against her comfort level. The actress also revealed that she seeks Vijay’s advice when she is asked to wear outfits that make her uncomfortable while working on commercial projects. Vijay intervened with a straightforward message: actresses should feel empowered to say no. He stressed the importance of standing firm on personal boundaries and having a strong support system to navigate challenging situations on film sets. Rashmika, meanwhile, emphasised the need for actresses to understand the demands of their characters before committing to a project. She encouraged them to ask filmmakers questions and clarify their doubts in advance, pointing out that there is nothing wrong with seeking clarity about costumes or character requirements. Vijay further observed that actresses sometimes hesitate to refuse such demands because they fear being labelled unprofessional. This apprehension can make them approach uncomfortable situations with unnecessary anxiety, even when expressing their concerns would be perfectly reasonable. The discussion has brought renewed attention to the debate over creative choices, commercial expectations and personal boundaries in cinema. While filmmakers may have specific requirements for their characters, the conversation highlights the importance of communication and mutual respect between actors and directors.

## Ranbir Kapoor Apologises For Kolkata Dussehra ‘Slip Of Tongue’

Chennai: Actor Ranbir Kapoor has apologised for his remarks at a Dussehra event in Kolkata after videos of his speech went viral on social media, saying he had a "slip of tongue" and clarifying what he intended to convey. Addressing the crowd at the Dussehra celebration in Kolkata on Tuesday, Ranbir spoke about the triumph of good over evil, saying, "Burai kitni bhi takatvar kyun na ho, aakhir mei ant sachai aur achai ki hi hoti hai."

Organised by Salt Lake Sanskritik Sansad at Central Park in Salt Lake, the celebrations were held around the theme 'Ram Er Ayodhya – Ram Ki Ayodhya'. Producer Namit Malhotra, director Nitesh Tiwari and actor Ravie Dubey were also present at the event. Following the circulation of the videos online, the actor, while speaking at a Chennai event on Wednesday, explained his intended message. "I would like to take this opportunity to apologise for the incident that happened yesterday. I was at the Dussehra event, and I had a slip of tongue.

What I meant to say is, 'Burai chahe kitni bhi takatvar kyun na ho, aakhir mei jeet achai aur sachai ki hoti hai'," he said. Adding a playful touch to his clarification, Ranbir drew a reference to his film 'Rockstar' and his collaboration with music composer AR Rahman. Quoting a line from the film's music, he said, "Jo bhi kehna chahun, barbad karein alfaz mere." Ranbir was accompanied by his 'Ramayana' co-star Sai Pallavi.



Meanwhile, the incident has drawn attention on social media, where clips of the actor's initial remarks circulated widely. 'Ramayana' features Ranbir Kapoor as Lord Rama, Sai Pallavi as Sita, Yash as Ravana, Sunny Deol as Hanuman and Ravi Dubey as Lakshman. Directed by Tiwari and produced by Malhotra's Prime Focus Studios in collaboration with 8-time Oscar-winning DNEG and Yash's Monster Mind Creations, the film is envisioned as a two-part epic. Part 1 of the film will release worldwide on November 5 2026, followed by Part 2 in Diwali 2027. The film will release in Hindi, Tamil, Telugu, Kannada and Malayalam across India and will be presented in IMAX. Sony Pictures will distribute the film globally, excluding India, while Dharma Productions will distribute it in the Hindi-speaking market.

APBIL/26/A4072.
వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
23-10-2026

# యనమల రామకృష్ణుడు ని పరామర్శించిన ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



కాకినాడ, అక్టోబర్ 22,(జిఎస్ బి వార్త) కాకినాడలోని కిమ్స్ ట్రస్ట్ ఆసుపత్రి ఐసీయూలో గురువారం చికిత్స పొందుతున్న యనమల రామకృష్ణుడు ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పరామర్శించారు. యనమల రామకృష్ణుడు కి బెలూన్ యాంజియోప్లాస్టీ నిర్వహించిన అనంతరం, కార్డియాలజీ మరియు క్రిటికల్ కేర్ వైద్య బృందాల పర్యవేక్షణలో ఐసీయూలో చికిత్స కొనసాగుతోంది.

# ఐ. పోలవరం ఎంపీటీసీ-2 టీడీపీ అభ్యర్థిగా బొంతు దేవి రాధిక నామినేషన్

## మండల టీడీపీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు రాజు కూటమి నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు



ఐ. పోలవరం, అక్టోబర్ 22 (జీఎస్‌బీ వార్త): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గంలోని ఐ. పోలవరం గ్రామ ఎంపీటీసీ-2 స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొంతు దేవి రాధిక గురువారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఐ. పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు రాజు, తెలుగు యువత అధ్యక్షుడు కాకర్లపూడి రాజేష్, మాదిరెడ్డి కుమార్ పాల్గొన్నారు. పార్టీ నాయకుల సమక్షంలో బొంతు దేవి రాధిక నామినేషన్ దాఖలు చేయడంతో ఐ. పోలవరంలో ఎన్నికల సందడి నెలకొంది. మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండటంతో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో రాజకీయ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటున్నాయి.

# గోదావరి పుష్కరాల్లో ప్లాస్టిక్ రహిత తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : రానున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ప్లాస్టిక్ రహిత విధానంలో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ ఆర్. కృష్ణయ్య అధికారులను ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి అధికారులు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పరిశ్రమల ప్రతినిధులతో పుష్కరాల తాగునీటి సరఫరా, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా స్థానిక రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎంసీ) కార్యాలయం నుంచి పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు తాగునీటి వసతుల కల్పనకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ వివరించారు. పుష్కరాల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో జిల్లాకు సుమారు 80 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒక్కో భక్తునికి కనీసం మూడు లీటర్ల తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ వివరించారు. పుష్కర నగరాలు, రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్లు, పార్కింగ్ ప్రాంతాల్లో వాటర్ పాయింట్లు, వాటర్ ఏటీఎంలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన నడక మార్గాల్లో ప్రతి 500 మీటర్లకు ఒక రక్షిత తాగునీటి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా సుమారు 32 వేల ట్యాప్ అవుట్‌లెట్లు, 3 వేల వాటర్ ఏటీఎంల ఏర్పాటును ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

పుష్కరాల సమయంలో వాటర్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్ల వినియోగం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. తాగునీటి రీఫిల్లింగ్ కేంద్రాలను ప్రోత్సహించడంతో పాటు ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ లేదా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదానాలు, ప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ కార్యక్రమాల్లోనూ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని నివారించాలని పేర్కొన్నారు.

భక్తులు తమ వెంట తెచ్చుకునే వాటర్ బాటిళ్లను తిరిగి నింపుకునేందుకు రీఫిల్లింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఛైర్మన్ ఆర్. కృష్ణయ్య సూచించారు. తిరుమలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ అమలును స్ఫూర్తిగా తీసుకుని గోదావరి పుష్కరాల్లోనూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. రెండు వారాల్లో మరోసారి సమావేశం నిర్వహిస్తామని, ఈలోగా తాగునీటి సరఫరాకు సంబంధించి వినూత్నమైన, పర్యావరణహిత పరిష్కారాలతో ముందుకు రావాలని సంబంధిత ఏజెన్సీలను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహేష్, ఎస్ఈ రీటా, ఈఈ మాధవి, సంబంధిత అధికారులు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్లు, వ్యయ రిజిస్టర్ల నిర్వహణపై పరిశీలన

## తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.జి. నరేంథిరన్ తనిఖీ

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) తూర్పుగోదావరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.జి. నరేంథిరన్ గురువారం ఎన్నికల నామినేషన్, నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాల నమోదు, వాటి పరిశీలనకు సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రోజువారీ ఎన్నికల వ్యయ వివరాలను (Day-to-day Expenditure Accounts) తప్పనిసరిగా నమోదు చేయాలని, వ్యయ రిజిస్టర్లను నిబంధనల ప్రకారం నిర్వహించేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులకు వర్తించే గరిష్ట ఎన్నికల వ్యయ పరిమితులు, పరిమితిని మించిన సందర్భాల్లో తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి సమీక్షించారు. రిటర్నింగ్ అధికారులు (=ా), సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత సిబ్బంది నామినేషన్ల స్వీకరణ సమయంలో అభ్యర్థులకు అందిస్తున్న మార్గదర్శకాలు, వ్యయ రికార్డుల నమోదు, పరిశీలన విధానాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం. రాజుతో పాటు సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిషత్ నామినేషన్లకు పటిష్టమైన పోలీసు బందోబస్తు




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లావ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రత్యేక విభాగం ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించేలా చర్యలు చేపడుతున్నారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ గారు కాకినాడ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ గారు తొండంగి ప్రాంతంలో బందోబస్తు విధులను పర్యవేక్షించగా, పెద్దాపురం డీఎస్పీ శ్రీ ఏ.బి.జి. తిలక్ గారు తన సబ్‌డివిజన్ పరిధిలో క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఎస్బీ డీఎస్పీ శ్రీ కె.వి.వి. సత్యనారాయణ గారు జిల్లా వ్యాప్తంగా పోలీసు బందోబస్తును నిరంతరం సమీక్షిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ప్రజలకు, అభ్యర్థులకు సూచనలు చేస్తూ, నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు భారీ ర్యాలీలతో రాకుండా, పరిమిత సంఖ్యలో అనుచరులతో మాత్రమే రావాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అనవసరంగా గుమిగూడవద్దని, పోలీసుల సూచనలు మరియు ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసు యంత్రాంగానికి సహకరించి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# పాడి రైతులకు తక్కువ ధరకు పశుదాణా.. నెలకు 300 టన్నుల సరఫరాకు కలెక్టర్ కసరత్తు

## నాణ్యతలో రాజీ వద్దు.. స్థానిక తయారీ యూనిట్ల ఏర్పాటుపై దృష్టి



అమలాపురం (జిఎస్ బి వార్త). పాడి రైతులకు సరసమైన ధరలకు నాణ్యమైన పశుదాణా అందించడమే లక్ష్యంగా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో పశుసంవర్ధక శాఖ అధికారులు, పశుదాణా తయారీ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పశుదాణాకు ఉన్న డిమాండ్, ప్రస్తుత మార్కెట్ ధరలు, తయారీ వ్యయాలు, ముడి సరుకుల లభ్యత తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని పాడి రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నెలకు సుమారు 300 మెట్రిక్ టన్నుల పశుదాణా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు మార్కెట్‌లో పశుదాణా ధరలు అధికంగా ఉండటంతో రైతులపై ఆర్థిక భారం పడకుండా తక్కువ ధరకు నాణ్యమైన దాణా అందించే మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. అవసరమైతే మాష్ రూపంలో దాణా సరఫరా చేయడం ద్వారా తయారీ వ్యయాన్ని తగ్గించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పశుదాణాలో ప్రోటీన్, కొవ్వు, పీచు పదార్థాలు నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రయోగశాల పరీక్షల ద్వారా నాణ్యతను నిర్ధారించిన పశుదాణాను మాత్రమే రైతులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ధర తగ్గించే ప్రయత్నంలో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్), స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) భాగస్వామ్యంతో జిల్లాలో చిన్న తరహా పశుదాణా తయారీ యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

రైతులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తూ స్థిరమైన ధరలకు నాణ్యమైన పశుదాణాను నిరంతరాయంగా సరఫరా చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను, తయారీ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ సమావేశంలో డా. ఎల్. అనిత, డీడీ, అమలాపురం; డా. ఓ. రామకృష్ణ, ఏడీ, ఆర్‌సీపీఎం; డా. బీవీవీ సత్యనారాయణ, ఏడీ, ఆలమూరు; ఎ. వర ప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్; పి. బాబు ప్రసాద్, ఆర్.ఐ.; డా. బి.ఆర్.వి.ఎస్. రావు, ఏడీసీ (ఏహెచ్), మచిలీపట్నం; డా. ఎన్. రవీంద్ర కుమార్, వీఏఎస్/వీడీవో, మలికిపురం; డా. జి. రాజా శ్రీనివాస్, వీఏఎస్/వీడీవో, పుల్లలచెరువు; మట్టా మాతలక్ష్మి ప్రభాకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు, రోళ్లపాలెం తదితరులు పాల్గొన్నరు.

# డ్రగ్స్, గంజాయి వ్యవహారంపై ద్వారంపూడిపై ఎమ్మెల్యే కొండబాబు ధ్వజం

## కొచ్చి డ్రగ్స్ రాకెట్‌తో సంబంధాలున్నాయని ఆరోపణలు
## పోర్టు అభివృద్ధి, నగర మౌలిక వసతులపై లెక్కలతో వివరణ



కాకినాడ, అక్టోబరు 22:(జిఎస్ బి వార్త) : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) తీవ్ర ఆరోపణలు చేశారు. డ్రగ్స్, గంజాయి వ్యవహారాలతో కాకినాడ యువత భవిష్యత్తుకు నష్టం కలిగించారని విమర్శించారు. కొచ్చిలో వెలుగుచూసిన డ్రగ్స్ రాకెట్‌తో ద్వారంపూడికి, ఆయన అనుచరులకు సంబంధాలున్నాయని ఆరోపించారు. గురువారం కాకినాడలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి కుటుంబానికి బ్లాక్ టికెట్లు, కల్తీ మద్యం, దొంగనోట్లు, రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాలతో సంబంధాలున్నాయని కొండబాబు ఆరోపించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అడ్డుకట్ట పడటంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి చీకటి వ్యాపారాలు సాగిస్తున్నారని విమర్శించారు. డ్రగ్స్ వ్యవహారంపై సమాధానం చెప్పకుండా ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాకినాడ పోర్టు కార్యకలాపాలపై మాజీ ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలను కొండబాబు ఖండించారు. 2024లో 74 నౌకల ద్వారా 28 లక్షల టన్నుల సరుకు రవాణా జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 107 నౌకల ద్వారా 38 లక్షల టన్నుల సరుకు రవాణా జరిగిందని వివరించారు. పోర్టు కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతోపాటు ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం అందించే వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. స్థానిక జగన్నాథపురం స్పోర్ట్స్ స్టేడియం, మూడో వంతెన, ఫ్లైఓవర్ల నిర్మాణాలను గతంలో ప్రారంభించినప్పటికీ, ద్వారంపూడి ఐదేళ్ల పాలనలో వాటిని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ సిటీ నిధులు తీసుకొచ్చి పాఠశాలలు, ఇతర మౌలిక వసతుల పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

తమ కుటుంబం కష్టపడి సంపాదించిన ఆస్తులనే కలిగి ఉందని, ఎన్నికల ఖర్చుల కోసం ఆస్తులు విక్రయించిన చరిత్ర తమదని కొండబాబు పేర్కొన్నారు. తమ ఆస్తులపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కఠిన చర్యలు తీసుకుంటున్నారని కొండబాబు తెలిపారు. ప్రత్యేక ఈగల్ బృందాలు రంగంలోకి దిగాయని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వనమాడి హెచ్చరించారు. ఈ సమావేశంలో కాకినాడ సిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, పార్టీ నాయకుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# .స్థానిక సంస్థల ఎన్నికలకు సై..! అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా సంగ్రామానికి సిద్ధం - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేటలో సీట్ల సర్దుబాటు పూర్తి – 80 ఎంపీటీసీల్లో టీడీపీ 63, జనసేన 15, బీజేపీ 2 – నాలుగు జడ్పీటీసీల్లో 3 టీడీపీ, 1 జనసేన

కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 22: స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు అమలాపురం రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు చెప్పాం చేస్తున్నాం అనే నినాదంతో గడిచిన రెండున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల సంగ్రామానికి వెళ్తున్నామని అన్నారు. ముఖ్యంగా కూటమి పార్టీలు ఎన్నికలకు వెళ్ళినప్పుడు ఆయా పార్టీల్లో కష్టపడుతూ సేవా దృక్పథంతో పనిచేస్తూ ప్రజల్లో మంచి పేరున్న నాయకులకు కూడా రిజర్వేషన్ల ప్రక్రియ వల్ల కొన్ని సీట్లు కూటమి పార్టీల వల్ల కొన్ని సీట్లు త్యాగం చేయవలసి వచ్చిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని విధాల సహకరించిన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ కు నాయకులకు బిజెపి నాయకులకు టిడిపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 80 ఎంపీటీసీ స్థానాలకు గాను జనసేనకు 15 బిజెపికి 2 తెలుగుదేశం పార్టీ 63 స్థానాల్లో అభ్యర్థులను పోటీ చేయించడం జరుగుతుందని అదేవిధంగా నియోజకవర్గంలోని 4 జడ్పిటిసి స్థానాలకు గాను మూడు జడ్పిటిసి స్థానాలు టిడిపికి 1 జడ్పిటిసి గండేపల్లి జనసేనకు కేటాయించడం జరిగిందని అన్నారు. జగ్గంపేట నుండి జీను మణిబాబు కిర్లంపూడి నుండి తోట రవి గోకవరం నుండి డాక్టర్ టీనా కేర్లిన్ జనసేన నుంచి గండేపల్లి నుండి మంగిన గని లక్ష్మి పోటీ చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీలు తమ సత్తాను నిలబెట్టుకోవడానికి పోటీ చేసి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కావాలని కానీ జగన్ ప్రజల్లో ఇమేజ్ లేక స్థానిక సంస్థల ఎన్నికలను ఏదో విధంగా నిలుపుదల చేయాలని ప్రయత్నిస్తున్నారని దానికి కోర్టులకు వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో స్థానిక సంస్థలను ఏ విధంగా నిర్వహించారో ప్రజలకు తెలిసిందని స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కేంద్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం ప్రకారం గ్రామాలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తుందని గ్రామాలు అభివృద్ధి చెందడం జగన్మోహన్రెడ్డికి ఇష్టం లేకనే ఇలా చేస్తున్నారని అన్నారు. అబ్జర్వర్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ 80 ఎంపీటీసీ స్థానాలు నాలుగు ఎంపీపీ నాలుగు జడ్పిటిసి స్థానాలకు కూటమిలో అభ్యర్థులను నిలబెట్టడం చాలా కష్టమని సీనియార్టీ గల జ్యోతుల నెహ్రూ ఎక్కడా పొరపొచ్చాలకు పోకుండా అందరికీ ఆమోదయోగ్యంగా అభ్యర్థులను ఎంపిక చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, అడపా భరత్, కన్నబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, ఘాజింగం సత్తిబాబు, కొత్తపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# లిరెండో రోజు కాకినాడ జిల్లా 20 జడ్పీటీసీ స్థానాలకు 51 నామినేషన్ లు

## నామినేషన్ పత్రాలు స్వీకరించిన ఆర్వో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..



కాకినాడ, (జిఎస్ బి వార్త ) కాకినాడ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం (జెడ్పీటీసీ), మండల ప్రాదేశిక(ఎంపీటీసీ) స్థానాలకు గురువారం రెండో రోజు నామినేషన్ల పర్వం సజావుగా సాగింది. రెండో రోజు గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆర్వో, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వివిధ పార్టీలకు సంబంధించిన అభ్యర్థుల నుంచి మొత్తం 51 నామినేషన్ల పత్రాలను స్వీకరించారు. అలాగే జిల్లాలోని 20 మండల కేంద్రాల్లో వివిధ పార్టీలకు సంబంధించిన మొత్తం-262 మంది అభ్యర్థులు బుధవారం ఎంపీటీసీలుగా నామినేషన్లు దాఖలు చేశారు. రెండవ రోజు జెడ్పీటీసీ నామినేషన్ల వివరాలు:

1. గోపిశెట్టి పద్మ (వైఎస్సార్ సీపీ) – కాకినాడ రూరల్ మండలం.
2. నిడదవోలు సురేష్ రామకృష్ణ (వైఎస్సార్ సీపీ) సామర్లకోట మండలం(2సెట్లు).
3. పల్లా రాజ్యలక్ష్మి (వైఎస్సార్ సీపీ) పెద్దాపురం మండలం.
4. కరెడ్ల స్వర్ణమాలతి గంగాభవాని (జనసేన), కాకినాడ రూరల్ మండలం.
5. లోవ కళ్యాణి పైలా (తెదేపా), రౌతులపూడి మండలం.
6. కుటీ శేషారత్నం (జనసేన), కాజులూరు మండలం.
7. శ్రీరాములు ముసిరెడ్డి (తెదేపా), సామర్లకోట మండలం.
8. కొమ్మూరి అనంతలక్ష్మి (జనసేన), గొల్లప్రోలు మండలం.
9. సూర్యనారాయణ తోట (తెదేపా), కిర్లంపూడి మండలం.
10. లక్ష్మి వెంకట సురయమ్మ గుమ్మాడ (జనసేన), యు.కొత్తపల్లి మండలం.
11. తోట జగన్నాథం (తెదేపా), కిర్లంపూడి మండలం.
12. గుత్తుల వీర వెంకట సత్యనారాయణ (వైఎస్సార్ సీపీ), పెదపూడి మండలం.
13. గుత్తుల పుష్పవతి (వైఎస్సార్ సీపీ), పెదపూడి మండలం.
14. అంకాడి సుమిత్ర (వైఎస్సార్ సీపీ), తాళ్లరేవు మండలం.
15. కాదా శ్యామల (వైఎస్సార్ సీపీ), కరప మండలం.
16. ధరణాలకోట శ్రీను (కాంగ్రెస్), ప్రత్తిపాడు మండలం.
17. గుత్తుల శాంతి (వైఎస్సార్ సీపీ), కరప మండలం.
18. దోసర్లపూడి వెంకట రత్నకుమారి (కాంగ్రెస్), పెద్దాపురం మండలం.
19. జీను మాణిక్యాలరావు (తెదేపా), జగ్గంపేట మండలం, 2 సెట్లు.
20. రావాడ అమ్మాజీ(తెదేపా), కోటనందూరు మండలం.
21. బొడ్డేటి అప్పారావు (ఇండిపెండెంట్), కిర్లంపూడి మండలం.
22. గంటా జోగిరాజు(తెదేపా), కోటనందూరు మండలం.
23. మంగిన గనిలక్ష్మి(జనసేన), గండేపల్లి మండలం.
24. అంకాడి భాగ్యవతి(వైఎస్సార్ సీపీ), తాళ్ళరేవు మండలం.
25. యాదాల వరలక్ష్మి (తెదేపా), గొల్లప్రోలు మండలం.
26. యాదాల మంగ(తెదేపా), గొల్లప్రోలు మండలం.
27. నక్క సత్యవతి(కాంగ్రెస్), గండేపల్లి మండలం.
28. గంట చక్రరావు(వైఎస్సార్ సీపీ), తుని మండలం.
29. పల్లా సత్యవేణి(జనసేన) కాకినాడ రూరల్ మండలం.
30. చిలకమర్తి వెంకటరమణ (వైఎస్సార్ సీపీ) ప్రత్తిపాడు మండలం.
31. చిలకమర్తి చరితశ్రీ(వైఎస్సార్ సీపీ) ప్రతిపాడు మండలం.
32. తుమ్మల పద్మజాలక్ష్మి (భాజపా), పెద్దాపురం మండలం, 2 సీట్లు.
33. వంగలపూడి శ్రీనివాసరావు(వైఎస్సార్ సీపీ), తుని మండలం.
34. కన్నాబత్తుల నాగేశ్వరి (జనసేన), పిఠాపురం మండలం.
35. బులిపే విమల కుమారి (కాంగ్రెస్), పిఠాపురం మండలం.
36. బుద్ధ యతిరాజులు(కాంగ్రెస్), కిర్లంపూడి మండలం.
37. యాదగిరి మంగా(దళిత బహుజన పార్టీ), కోటనందూరు మండలం.
38. వంగలపూడి కాంతారావు(వైఎస్సార్ సీపీ), తుని మండలం.
39. పిల్లి అనంతలక్ష్మి(తెదేపా), కాకినాడ రూరల్ మండలం.
40. ముమ్మడి హరిరామకృష్ణ ప్రసాద్ (జనసేన), సామర్లకోట మండలం.
41. పచ్చిపాల వెంకట నాగగంగా దుర్గా ప్రవల్లిక(తెదేపా), పెద్దాపురం మండలం.
42. చంద్రమౌళి వెంకటరత్నం(కాంగ్రెస్), జగ్గంపేట మండలం.
43. పప్పల వీర వెంకట రమణ మూర్తి(వైఎస్సార్ సీపీ), తొండంగి మండలం, 2 సెట్లు.
44. పైయ్యల మోహన్ వెంకట సత్యవతి(ఇండిపెండెంట్) కాకినాడ రూరల్.
45. దొరబాబు గర్శింగి(వైఎస్సార్ సీపీ), కోటనందూరు మండలం.
46. ఇంటి వీరభద్ర రావు (కాంగ్రెస్), తొండంగి మండలం.
47. భీమన్న చత్రపతి శివాజీ గౌడు(భాజపా) పెదపూడి మండలం.
48. గర్శింగి శివ లక్ష్మి(వైఎస్సార్ సీపీ), కోటనందూరు మండలం.
49. బుర్రా దివ్య సునీత రాజ్ (జనసేన), కాకినాడ రూరల్.
50. జీను విజయలక్ష్మి (తెదేపా), జగ్గంపేట మండలం.
51. బుర్రా దివ్య సునీత రాజ్ (జనసేన),యు. కొత్తపల్లి మండలం.

గురువారం కాకినాడ జిల్లాలోని 20 జెడ్పిటీసీ స్థానాలకు వివిధ పార్టీలకు చెందిన మొత్తం -51 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఆర్వో, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో డి.శ్రీలలిత ఇతర జెడ్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

APBIL/26/A4072.
గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక



# సీతానగరం జడ్పిటిసి అభ్యర్థిగా ఎమ్మెల్యే సతీమణి వెంకటలక్ష్మి నామినేషన్ దాఖలు..



కోరుకొండ అక్టోబర్ 23 (జి ఎస్ బి వార్త) : రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి గురువారం రాజమండ్రి ఆర్డీవో కార్యాలయం నందు సీతానగరం మండలం నుండి జడ్పిటిసిగా నామినేషన్ దాఖలు చేశారు. గత ఎన్నికల నుండి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేసి తన భర్త విజయంలో కీలక పాత్ర పోషించినటువంటి వెంకటలక్ష్మి ప్రత్యక్షంగా జడ్పిటిసి గా నామినేషన్ దాఖలు చేశారు. నేటికి కూడా ఆమె ప్రజల్లోనే ఉంటూ వివిధ రకాలుగా సేవలను అందిస్తూ ఉన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని ఆశిస్తున్నట్లుగా తెలుస్తున్నది.

# అర్హులైన ఉపాధ్యాయు లందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలి..

### జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి.తిప్పే నాయక్



కాకినాడ,అక్టోబర్ 22:(జిఎస్ బి వార్త) : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన ఉపాధ్యాయు లందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకొని విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి తిప్పే నాయక్ కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహిం చిన సమావేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ పురోగతి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు తదితర అంశాల పురోగతి పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బద్దంగా అర్హులందరూ ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకుని ఓటు హక్కును పొందాలనే ప్రధాన ఉద్దేశంతో సర్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ లో భాగంగా అందిన క్లెయిమ్‌లు,అభ్యంతరాల ను పరిష్కరించ నున్నట్లు తెలిపారు.అక్టోబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితా ను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 14,55,209 మంది ఓట ర్లు ఉన్నారని,వీరిలో 16,379 మంది దివ్యాంగ ఓటర్లు, 165 మంది విదేశాల్లో నివసించే భారతీయ ఓటర్లు (ఓవర్సీస్ ఓటర్లు)ఉన్నారని వివరించారు.సాధారణ ఓటర్ల నమోదుకు సంబంధించి ఫారం-6, ఫారం-7,ఫారం-8 ల ద్వారా చేపట్టిన ప్రక్రియ దాదాపుగా పూర్తయినట్లు తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా ల ఉపాధ్యాయ శాసనమండలి నియోజక వర్గానికి సంబంధించి అర్హులైన ఉపాధ్యాయులను ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్వో సూచించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు ఫారం-19 ద్వారా దరఖాస్తులుసమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నందున,ఈ గడువు లోగా అర్హులైన ఉపాధ్యా యులందరూ దరఖాస్తు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందిం చాలని కోరారు. ఉపాధ్యాయులకు ఓటరు నమో దుపై అవగాహన కల్పించి,అర్హులెవరూ నమోదు ప్రక్రియకు దూరంగా ఉండకుండా చూడాలని సూచించారు. జిల్లాలో మొత్తం 16,737 మంది అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 1,063 మంది నుంచి మాత్రమే ఓటరు నమోదుకు దరఖాస్తులు అందినట్లు డీఆర్వో తెలిపారు. మిగిలిన అర్హులైన ఉపాధ్యా యులు కూడా నిర్ణీత గడువులోగా ఫారం-19 ద్వారా దరఖాస్తు చేసు కొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా షెడ్యూల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా రూపక ల్పనకు సంబంధించి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నవంబర్ 26వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు డీఆర్వో తెలిపారు. ముసాయిదా జాబితాపై క్లెయిమ్‌లు,అభ్యంతరా లను డిసెంబర్ 10వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. తదుపరి ప్రక్రియ పూర్తిచేసి డిసెం బర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితానుప్రచురించనున్నట్లు వివరించా రు. అర్హత కలిగిన ఉపాధ్యా యులందరికీ ఓటు హక్కు కల్పించే దిశగా రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో కోరారు. నిర్ణీత గడువులను దృష్టి లో ఉంచుకొని ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో బీఎస్పీ ప్రతినిధి ఎస్. అప్పా రావు, బీజేపీ ప్రతినిధి సీహెచ్. రమేష్ బాబు, సీపీఐ(ఎం) ప్రతినిధి పి. వీరబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి పి. శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి జి. సాయిబాబా, వైఎస్సార్‌సీపీ ప్రతినిధి ఆర్. వెంకటేశ్వ రరావు, జనసేన పార్టీ ప్రతినిధి అడబాల సత్యనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం. జగన్నాథం, డిప్యూటీ తహసీల్దార్ తేజ తది తరులు పాల్గొన్నారు.

# అభివృద్దే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు...

### ఎన్నికల ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్



పెద్దాపురం, అక్టోబర్ 22, జి ఎస్ బి వార్త : రాష్ట్ర అభివృద్దే ప్రధాన ఏజెండాగా కూటకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బంధువుల మణికుమారి జార్జి చక్రవర్తి అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి పార్టీలో చైర్మన్ అభ్యర్థి పిట్టా జానకి రామారావు, 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాజాల మహాలక్ష్మి శ్రీనివాసరావు లకు మద్దతునిస్తూ 4వ వార్డులో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు మాణికుమారి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని చేపట్టారు. ఈనెల 28న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి, పిట్టా జానకి రామారావు, 4వ వార్డు కౌన్సిలర్ సభ్యులు రాజాల మహాలక్ష్మి లకు గాజుగ్లాసు గుర్తుపై అమూలమైన ఓటువేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, రాజాల శ్రీనివాసు, ముత్యం రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నూతన జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ (డీఆర్ఓ)గా ఆర్. శివరావు

రంపచోడవరం(జిఎస్ బి వార్త) పోలవరం నూతన జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ (డీఆర్ఓ)గా ఆర్. శివరావు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ వారిని డిఆర్ఓ ఆర్.శివరావు జిల్లా జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



# కరప వైసీపీ జడ్పీటీసీ గా రెండు నామినేషన్ లు





కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం జడ్పీటీసీ అభ్యర్థులు గా రెండు నామినేషన్ లు వేశారు. కరప మండలం విజయరాయుడు పాలెం కు చెందిన కాదా శ్యామల వెంకటేశ్వరావు,గుత్తుల శాంతి నామినేషన్ లు జేసీ కి అందించారు. వీరికి ప్రపోజ్ గా కాదా వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ రాఘవులు,కరప ఎస్సి సెల్ అధ్యక్షులు కామేష్, మేడిశెట్టి సత్తిబాబు పాలొన్నారు.

# రెండవ రోజు ఎంపిటిసిలకు 32 నామినేషన్లు



పెదపూడి.(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లాలో ఎంపిటిసి ఎన్నికల నామినేషన్లను ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు పెదపూడి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 21 ఎంపిటిసి స్థానాలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రతిపాదకుడు మాత్రమే కార్యాలయంలోకి అనుమతించబడగా మొత్తం ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పించి నామినేషన్ల ప్రక్రియ జరిగింది. రెండవ రోజు మొత్తం మంది ఎంపిటిసి సభ్యుల పదవులకు 32 నామినేషన్లు వేశారు. వీరిలో తెలుగుదేశం పార్టీ తరపున 11, వైసిపి 15, బిజెపి 3 , జనసేన 3 నామినేషన్లు ధాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జివివివి ప్రకాశరావు, ఎంపిడిఓ కొవ్వూరి నరేంద్ర రెడ్డిలుతెలిపారు. 21, 22 తేదీల్లో మొత్తం 51 నామినేషన్లు వచ్చాయని, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తవుతుందని వారు తెలిపారు.

...ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ : ఎస్సై బుజ్జి బాబు

ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు నామినేషన్ల ప్రక్రియ అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు బందోబస్తును భారీగా నిర్వహిస్తున్నట్లు పెదపూడి ఎస్సై బుజ్జి బాబు తెలిపారు. వ్యక్తుల వద్ద 50 వేలకు మించి నగదు దొరికిన యెడల ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్లకు అప్పజెప్పడం జరుగుతుందని దీనిమీద కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎంపీడీవో కొవ్వూరి నరేంద్ర రెడ్డి తెలిపారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

### ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి: కలెక్టర్ కె. దినేష్ కుమార్

రంపచోడవరం(జిఎస్ బి వార్త) : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో అధికారులు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్ పత్రాలను స్వీకరించాలని సూచించారు. అభ్యర్థులు సమర్పించే పత్రాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి, లోపాలుంటే నిబంధనల పరిధిలో సరిచేసుకునేందుకు అవసరమైన సూచనలు ఇవ్వాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ సమయంలోనే పత్రాలను తిరస్కరించే పరిస్థితులకు ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలన చేపట్టాలని, ముఖ్యంగా స్క్రూటినీ సమయంలో నామినేషన్లు తిరస్కరణకు గురయ్యే అంశాలపై అభ్యర్థులకు ముందుగానే అవగాహన కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి దరఖాస్తును పరిశీలించి, అభ్యర్థులకు సరైన మార్గనిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ ఫారాలు, ఇతర ఎన్నికల సామగ్రి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన రికార్డులు, సామగ్రిని నిర్దేశిత విధానంలో భద్రపరచడంతో పాటు లాకింగ్ గదుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు.

# కాకినాడ రూరల్ జెడ్పీటీసీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి నామినేషన్ దాఖలు.

కాకినాడ(జిఎస్ బి వార్త) : కాకినాడ రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం నుంచి జెడ్పీటీసీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్ చార్జి పిల్లి అనంతలక్ష్మి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ అధిష్ఠానం ఐవిఆర్ఎస్ కాల్స్ నిర్వహించడం వలన జెడ్పీటీసీ సభ్యురాలిగా నామినేషన్ వేయడం జరిగిందని ఆమె తెలిపారు.జడ్పీ చైర్మన్ పదవికి సంబంధించి ఈ నెల 27వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం నుంచి జడ్పీ చైర్మన్ గా తన పేరు ప్రతిపాదన రాకపోతే నామినేషన్ ఉపసంహరణ చేసుకోవడం జరుగుతుందని ప్రకటించారు.ఈ నేపథ్యంలో, కూటమి తరుపున టీడీపీ పార్టీ నుండి కాకినాడ రూరల్ జెడ్పీటీసీ అభ్యర్థిగా తిమ్మాపురం గ్రామానికి చెందిన దివంగత నేత కర్రి సత్యనారాయణ సతీమణి, సంపర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కర్రి వెంకటరాజు మాతృమూర్తి అయిన మాజీ సర్పంచ్ కర్రి ఆదిలక్ష్మిని ప్రతిపాదించడం జరిగిందన్నారు. నేను విత్ డ్రా అయితే కర్రి ఆదిలక్ష్మి జడ్పిటిసి సభ్యురాలుగా అభ్యర్థిత్వాన్ని కొనసాగిస్తారని అన్నారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని,కూటమి ఐక్యతను కాపాడుతూ పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.



# మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు కి కిమ్స్ ట్రస్ట్ ఆసుపత్రిలో గుండె అత్యవసర చికిత్స





కాకినాడ, అక్టోబర్ 22 కాకినాడ, (జిఎస్ బి వార్త ): యనమల రామకృష్ణుడు గురువారం ఉదయం ఛాతినొప్పితో కాకినాడలోని కిమ్స్ ట్రస్ట్ ఆసుపత్రికి వచ్చారు. కార్డియాలజిస్టులు డాక్టర్ నిశాంత్, డాక్టర్ పవన్ కుమార్, క్రిటికల్ కేర్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. సి. హెచ్. ఎస్. రామకృష్ణ పర్యవేక్షణలో ఆయనకు వెంటనే అత్యవసర వైద్యసేవలు అందించారు. యాంజియోగ్రామ్ పరీక్షలో గతంలో అమర్చిన స్టెంట్‌లో రక్తం గడ్డకట్టినట్లు (స్టెంట్ థ్రాంబోసిస్) గుర్తించి, బెలూన్ యాంజియోప్లాస్టీ నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఐసీయూలో వైద్యుల నిరంతర పర్యవేక్షణలో కోలుకుంటున్నారు. ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవి సంతోష్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్ చికిత్సకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయం చేశారు. సానా సతీష్ సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య బృందంతో మాట్లాడి, యనమల రామకృష్ణుడు ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఆయనకు సాధ్యమైనంత ఉత్తమ వైద్యసేవలు అందించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కూడా ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు.

## యనమల రామకృష్ణుడిని పరామర్శించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ, అక్టోబర్ 22: అనారోగ్యంతో కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడిని గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరామర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆసుపత్రికి వెళ్లిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, వైద్యులతో మాట్లాడి యనమల రామకృష్ణుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపించిన పుష్పగుచ్ఛాన్ని ఆయనకు అందజేశారు. రాజకీయ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన యనమల రామకృష్ణుడు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో కొనసాగాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు.

# కరపలో రెండో రోజు 49 ఎంపీటీసీ నామినేషన్లు

### టీడీపీ నుంచి 15, వైసీపీ నుంచి 17, జనసేన నుంచి 12 దాఖలు ఇండిపెండెంట్ 5



కరప, అక్టోబర్ 22 (జిఎస్ బి వార్త) : కరప మండలంలో ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. రెండో రోజు మొత్తం 49 నామినేషన్ పత్రాలను అధికారులు స్వీకరించారు. ఇందులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అత్యధికంగా 17, తెలుగుదేశం పార్టీ నుంచి 15, జనసేన పార్టీ నుంచి 12 నామినేషన్లు రాగా,ఇండిపెండెంట్ లు గా 5 నామినేషన్లు నామినేషన్ లు వేశారు. మొదటి రోజు వచ్చిన తొమ్మిది నామినేషన్లతో కలిపి ఇప్పటివరకు మొత్తం 58 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి శ్రీనివాసరావు వెల్లడించారు. కరప మండలంలోని పలు ఎంపీటీసీ స్థానాల్లో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు సమర్పించారు. నడకుదురు-2 స్థానానికి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, పెనుగుదురు స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరు నామినేషన్లు వేశారు. వేళంగి-1 స్థానానికి జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల నుంచి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు సమర్పించారు. కరప-2 స్థానానికి జనసేన నుంచి ఒకరు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు పోటీలో నిలిచారు. యండమూరు స్థానానికి జనసేన నుంచి ఒకరు, స్వతంత్ర అభ్యర్థిగా మరొకరు నామినేషన్ దాఖలు చేశారు. కరప-1 స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒకరు నామినేషన్ సమర్పించారు. కొరుపల్లి ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ నుంచి ఇద్దరు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దాపురప్పాడు స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు, జనసేన నుంచి ఒకరు నామినేషన్ వేశారు. కూరాడ, అరట్లకట్ట స్థానాలకు తెలుగుదేశం పార్టీ తరఫున ఇద్దరు చొప్పున నామినేషన్లు సమర్పించారు. వాకాడ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు, జనసేన నుంచి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. గొర్రిపూడి-1 ఎంపీటీసీ స్థానానికి జనసేన నుంచి ఒకరు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు, తెలుగుదేశం పార్టీ నుంచి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. నడకుదురు-1 స్థానానికి తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఉప్పలంక స్థానానికి జనసేన నుంచి ఇద్దరు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరు, స్వతంత్ర అభ్యర్థిగా మరొకరు నామినేషన్ వేశారు. కొంగోడు స్థానానికి జనసేన తరఫున ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. గొర్రిపూడి-2 స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరు, తెలుగుదేశం పార్టీ నుంచి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. వేళంగి-2, గొడ్డటిపాలెం స్థానాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. గురజనాపల్లి స్థానానికి తెలుగుదేశం పార్టీ నుంచి ఒకరు, కరప-3 స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరు, తెలుగుదేశం పార్టీ నుంచి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. సిరిపురం ఎంపీటీసీ స్థానానికి జనసేన పార్టీ తరఫున ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం అక్టోబర్ 21న తొమ్మిది నామినేషన్లు, అక్టోబర్ 22న 49 నామినేషన్లు స్వీకరించడంతో మొత్తం సంఖ్య 58కు చేరింది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అక్టోబర్ 27న మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగనుంది. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది. మండలంలోని వివిధ ఎంపీటీసీ స్థానాల్లో ప్రధాన పార్టీల మధ్య పోటీ లో ఉన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.